News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :164 | ఖమ్మం | మంగళవారం, జూలై 29, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# 42 శాతం బీసీ రిజర్వేషన్లు..

## తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం!

- బీసీలకు రిజర్వేషన్లపై ఢిల్లీకి వెళ్లనున్నట్లు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్
- రిజర్వేషన్లకు బీజేపీ శాసన సభలో ఆమోదం తెలిపిందన్న మంత్రి
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కోరేవారంతా తమతో కలిసి రావాలన్న మంత్రి



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం ఢిల్లీకి వెళ్లనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంత్రివర్గ సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, రిజర్వేషన్లకు శాసనసభలో ఆమోదం తెలిపిన బీజేపీ, ఢిల్లీలో అడ్డుకుంటోందని ఆరోపించారు. ఆగస్టు 5, 6, 7 తేదీలలో రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోరామని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోరేవారందరూ తమతో కలిసి ఢిల్లీకి రావాలని పిలుపునిచ్చారు. బీజేపీ, బీఆర్ఎస్ సహా రాష్ట్రంలోని అన్ని పార్టీలలో ఉన్న బీసీ నాయకులు బీసీ రిజర్వేషన్ల కోసం సహకరించాలని కోరారు.

న్యాయపరమైన చిక్కులు లేకుండా రాష్ట్రంలో కులగణన చేశామని అన్నారు. ఎన్నికలు ఆలస్యమైతే స్థానిక సంస్థల నిధులకు చాలా ఇబ్బంది అవుతుందని ఆయన అన్నారు.

## సిగాచీ ఘటనలో ఎంత మందికి పరిహారం ఇచ్చారో అధికారికంగా చెప్పాలి



- రూ. కోటి పరిహారం ఇస్తానని రేవంత్ రెడ్డి చెప్పారు కానీ: హరీశ్ రావు ఆగ్రహం
- సిగాచీ పరిశ్రమ ప్రమాద బాధితులకు పరిహార అందలేదన్న హరీశ్ రావు
- బాధిత కుటుంబాలకు న్యాయం జరగాలని అదనపు కలెక్టర్‌ను కలిసిన హరీశ్ రావు
- పరిహారం అందకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారన్న మాజీ మంత్రి

వివరాలు 2లో..

## పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన

- ప్రాజెక్టు పనులను ఇంకా చేపట్టలేదని ఏపీ ప్రభుత్వం తెలిపిందన్న కేంద్రం
- రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ ప్రశ్న
- లిఖితపూర్వక సమాధానం ఇచ్చిన కేంద్ర జల్ శక్తి శాఖ

వివరాలు 2లో..



## పహల్గాం ఉగ్రదాడి సూత్రధారి సులేమాన్ హతం

- 'ఆపరేషన్ మహాదేవ్'తో మట్టుబెట్టిన సైన్యం
- సోనామార్గ్ టన్నెల్ దాడి ముష్కరుడూ మృతి
- మరో ఉగ్రవాది ఎన్‌కౌంటర్
- సైన్యానికి భారీ విజయం



శ్రీనగర్: జమ్మూ కశ్మీర్‌లో సైన్యం భారీ విజయం సాధించింది. ముగ్గురు కీలక ఉగ్రవాదులను అంతమొందించింది. వీరిలో పహల్గాం ఉగ్ర దాడికి కుట్ర పన్నిన ముష్కరుడూ ఉన్నాడు. జమ్మూ కశ్మీర్‌లోని శ్రీనగర్ శివార్లలో ఉన్న అటవీ ప్రాంతంలో సోమవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా దళాలు మట్టుబెట్టాయి. 'ఆపరేషన్ మహాదేవ్' పేరుతో సైన్యానికి చెందిన ఎలైట్ పారాకమాండోలు చేపట్టిన ఈ ఆపరేషన్‌లో పహల్గాం ఉగ్ర దాడికి సూత్రధారిగా భావిస్తున్న సులేమాన్ అలియాస్ ఆసిఫ్‌తోపాటు అతడి ఇద్దరు అనుచరులు హతమయ్యారు. భద్రతా దళాలు అంతమొందించిన ఉగ్రవాదుల్లో గత ఏడాది సోనామార్గ్ టన్నెల్ పేల్చివేతలో పాల్గొన్న జిబ్రాన్ ఉన్నాడు. మరో ఉగ్రవాదిని హమ్జా అఫ్గానీగా గుర్తించారు. హర్వాన్ ప్రాంతంలో ఉగ్రవాదులు శాటిలైట్ ఫోన్‌ను ఉపయోగించడంతో భద్రతా దళాలు.. వారి ఉనికిని పసిగట్టాయి. అలాంటి ఫోన్‌నే పహల్గాం ఉగ్ర దాడి సందర్భంగా వినియోగించారు. దీంతో వెంటనే స్పందించిన పారాకమాండోలు మెరుపు దాడి చేసి ముష్కరులను హతమార్చారు. ముల్నార్ గ్రామ సమీపంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ఘటనా స్థలంలో ఒక ఎం4 కార్బైన్ రైఫిల్, ఇతర ఆయుధ సామగ్రి లభించాయి. ఉదయం 11.30 గంటల సమయంలో 24 రాష్ట్రీయ రైఫిల్స్ సభ్యులు, 4వ పారా యూనిట్ సిబ్బంది.. ముగ్గురు ఉగ్రవాదుల ఉనికిని గుర్తించారని, సుదీర్ఘ ఆపరేషన్ తర్వాత ముగ్గురు ముష్కరుల మృతదేహాలను

వివరాలు 2లో..

## రైతులతో నేరుగా ఒప్పందాలు చేసుకోండి

### విత్తన కంపెనీలకు మంత్రి తుమ్మల ఆదేశం



పత్తి విత్తనోత్పత్తిలో ఆర్గనైజర్ల వ్యవస్థను రద్దు చేసి, విత్తన కంపెనీలు నేరుగా రైతులతో ఒప్పందాలు చేసుకోవాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. పత్తి రైతులకు పెండింగ్‌లో ఉన్న రూ.700 కోట్ల బకాయిలను నెల రోజుల్లో విడుదల చేయాలని, జాప్యం చేస్తే లైసెన్స్‌ల రద్దుకూ వెనకాడబోమని స్పష్టం చేశారు.

వివరాలు 2లో..

## రాష్ట్రంలో 'ఎవర్‌వోల్ట్' నైపుణ్య శిక్షణ కేంద్రం

- ఎంఆర్‌వో కేంద్రం ఏర్పాటుపై ఎయిర్‌బస్‌తో చర్చ
- ఆయా సంస్థల ప్రతినిధులతో మంత్రి లోకేశ్ సమావేశం



మంత్రి లోకేశ్ సింగపూర్‌లో రెండోరోజు పర్యటనలో భాగంగా పలు ప్రముఖ సంస్థల ప్రతినిధులతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించి.. రాష్ట్రానికి రావాలని ఆహ్వానించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పాలసీల

వివరాలు 2లో..

## మరో 20 ఏళ్లు వైకాపా అధికారంలోకి రాదు




రాష్ట్రంలో మరో ఇరవై ఏళ్లు వైకాపా అధికారంలోకి వచ్చే అవకాశం లేదని, ఆ పార్టీ అరాచకాలపై కార్యకర్తలు పోరాడాలని జనసేన ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ నాగబాబు పిలుపునిచ్చారు. విశాఖ జిల్లా అసెంబ్లీ నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలతో.. నగరంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 'కూటమి ఏర్పాటు,

వివరాలు 2లో..

## వాడీవేడిగా ఆపరేషన్ సిందూర్ పై చర్చ...

## విపక్షాలపై భగ్గుమన్న రాజ్ నాథ్ సింగ్

- కొనసాగుతున్న పార్లమెంటు సమావేశాలు
- కేంద్రంపై విపక్షాల విమర్శలు
- తిప్పికొట్టిన రాజ్ నాథ్



రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ 'ఆపరేషన్ సిందూర్' పై లోక్‌సభలో విపక్షాలు అడిగిన ప్రశ్నల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆపరేషన్ సిందూర్ పై పార్లమెంటులో చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విపక్ష ఎంపీలు ఈ ఆపరేషన్‌లో భారత సైనికులకు జరిగిన నష్టం గురించి, ఎన్ని భారత విమానాలు కూల్చివేతకు గురయ్యాయి అనే దాని గురించి మాత్రమే ప్రశ్నించారని విమర్శించారు. ఇటువంటి ప్రశ్నలు దేశ ప్రజల మనోభావాలను ఏ మాత్రం ప్రతిబింబించవని సింగ్ అన్నారు.

వివరాలు 2లో..

## జైపాల్‌రెడ్డి రాజకీయ జీవితం ఆదర్శం

- తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన పాత్ర కీలకం
- హైదరాబాద్ అభివృద్ధిలో జైపాల్? పాత్ర ఎంతో ఉంది
- మంత్రులు పొన్నం, కోమటిరెడ్డి
- జైపాల్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన మంత్రులు, ప్రముఖులు

వివరాలు 2లో..

మాజీ కేంద్ర మంత్రి, ఉత్తమ పార్లమెంటేరియన్ దివంగత జైపాల్‌రెడ్డి రాజకీయ జీవితం తరానికి ఆదర్శమని కార్మిక, గనులశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. జైపాల్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా పీవీఎన్ ఆర్ మార్గ్‌లోని జైపాల్‌రెడ్డి స్మారకం స్తూపం స్ఫూర్తి స్థల్ వద్ద ఈ రోజు మంత్రులు, ప్రముఖులు నివాళులర్పించారు. మంత్రి వివేక్? వెంకటస్వామి కూడా పుష్పగుచ్ఛం



## రాష్ట్రం వెలుపల ఇంటర్ చదివినవారూ 'లోకలే'



- వారి దరఖాస్తులను స్వీకరించండి
- ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌కు హైకోర్టు ఆదేశం

వివరాలు 2లో..

## తెలంగాణ హైకోర్టుకు నలుగురు అదనపు జడ్జిల నియామకం

- దేశంలోని పలు హైకోర్టులకు 19 మంది జడ్జిలు, అదనపు జడ్జిల నియామకం
- జడ్జిలు, అదనపు జడ్జిల నియామకానికి రాష్ట్రపతి ఆమోదముద్ర
- వెల్లడించిన కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్



వివరాలు 2లో..

# సిగాచీ ఘటనలో ఎంత మందికి పరిహారం ఇచ్చారో అధికారికంగా చెప్పాలి

సిగాచీ పరిశ్రమ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ. కోటి పరిహారం అందేలా చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారని, కానీ రోజులు గడుస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. సిగాచీ బాధిత కుటుంబాలకు ఇప్పటికీ పరిహారం అందలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సిగాచీ ప్రమాద బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలంటూ ఆయన సంగారెడ్డి అదనపు కలెక్టర్‌ను కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పరిహారం అందలేదని బాధిత కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. పరిహారం ఎప్పుడు ఇస్తారని వారు నిలదీస్తున్నారని హరీశ్ రావు ప్రశ్నించారు. పరిహారం కోసం అధికారులను కలిస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని ఆరోపించారు. కొన్ని కుటుంబాలకు లక్ష రూపాయలు మాత్రమే పరిహారం అందిందని ఆవేదన వ్యక్తం చేశారు. మృతులు, క్షతగాత్రుల వివరాలను ఇంకా ప్రకటించలేదని విమర్శించారు. ఎంతమందికి పరిహారం ఇచ్చారో అధికారికంగా చెప్పాలని డిమాండ్ చేశారు.

# పహల్గాం ఉగ్రదాడి సూత్రధారి సులేమాన్ హతం

- **మొదటి పేజి తరువాయి**

స్వాధీనం చేసుకున్నామని కశ్మీర్ జోన్ ఐజీ వీకే బిర్డి తెలిపారు. ఆ ప్రాంతంలో మరో ఉగ్ర గ్రూపు ఉందనే నిఘా వర్గాల సమాచారంతో సైనిక బలగాలు గాలింపు చేపట్టాయి. ఈ ఏడాది ఏప్రిల్ 22న పహల్గాంలో పర్యాటకులపై ఉగ్ర దాడి చేసి బీభత్సం సృష్టించిన ఘటనకు సులేమాన్ సూత్రధారిగా భావిస్తున్నారు. ఈ ఘటనలో 26 మంది అమాయక పర్యాటకులు మరణించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్ర స్థావరాలను భారత్ ధ్వంసం చేసింది. తాజాగా పహల్గాం ఉగ్ర దాడికి సూత్రధారిని అంతమొందించి ప్రతీకారం తీర్చుకుంది. గత ఏడాది అక్టోబరులో సోనామార్గ్ టన్నెల్ పేల్చివేతలో ఏడుగురు మరణించారు. అందులో ఒక వైద్యుడు ఉన్నారు.

**ఎవరీ సులేమాన్?**

జమ్మూ కశ్మీర్‌లో హతమైన పహల్గాం ఉగ్ర దాడి సూత్రధారి సులేమాన్‌కు హాషీం మూసా అనే పేరుంది. అతడు గతంలో పాకిస్థాన్

సైన్యంలో పని చేశాడు. ఆ తరువాత లష్కరే తయ్యిబాతో అనుబంధం ఏర్పరుచుకున్నాడు. పహల్గాం ఉగ్ర దాడి తర్వాత అతడి ఆచూకీ తెలిపిన వారికి రూ.20లక్షల రివార్డును జమ్మూ కశ్మీర్ పోలీసులు ప్రకటించారు. పహల్గాం దాడి తర్వాత మధ్య కశ్మీర్‌లోని గండేర్‌బల్‌లో సులేమాన్ షా తలదాచుకున్నాడు.

# దిల్లీలోనే తేల్చుకుంటాం

- **మొదటి పేజి తరువాయి**

వాటిని రాష్ట్రపతి ఆమోదం కోసం ఆయన మార్చి 30న పంపించారు. శాసనసభ ఆమోదించిన బిల్లులపై గవర్నర్లు, రాష్ట్రపతి సకాలంలో నిర్ణయాలు తీసుకోవాలన్న సుప్రీంకోర్టు, మద్రాస్ హైకోర్టు తీర్పులను పరిశీలిస్తున్నాం. గతంలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఉండేవి. తెలంగాణ ఏర్పాటైన తరువాత అప్పటి సీఎం కేసీఆర్.. 2018 పంచాయతీ చట్టం ప్రకారం రిజర్వేషన్లు 50 శాతంలోపు ఉండాలన్న నిబంధన చేర్చారు. దాన్ని సవరిస్తూ 50 శాతం పరిమితిని ఎత్తివేస్తూ జులై 10న మా ప్రభుత్వం ఆర్డినెన్సు ముసాయిదా జారీ చేసింది. దాన్ని గవర్నర్‌కు జులై 14న పంపించాం.

**ఎన్నికలు నిర్వహించాలని కోర్టు చెప్పింది...**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు హైకోర్టు గడువు విధించింది. మరోవైపు కేంద్రం నుంచి పంచాయతీలకు రావాల్సిన నిధులు రావడం లేదు. ఈ నేపథ్యంలో కేంద్రం జోక్యం చేసుకుని బిల్లులను ఆమోదింపజేయాలని కోరుతున్నాం. భాజపా కార్యకర్తలతో పాటు ఆ పార్టీకి చెందిన బీసీ ఎంపీలు అర్వింద్, బండి సంజయ్, ఈటల రాజేందర్, ఆర్.కృష్ణయ్య, లక్ష్మణ్ కలిసి రాష్ట్రపతి వద్ద బిల్లులను ఆమోదింపజేయాలి. బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతున్నారు. శాసనసభలో బిల్లులకు భాజపా సహకరించింది. ఇప్పుడు కాదంటోంది. బిల్లులకు సహకరించేందుకు వీలుకాకుంటే రాజీనామా చేయాలి” అని మంత్రులు డిమాండ్ చేశారు.

**రాష్ట్రపతికి చేరిన ఆర్డినెన్స్ ముసాయిదా!**

స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ మంత్రివర్గం సిఫార్సు చేసిన ఆర్డినెన్స్ ముసాయిదాను గవర్నర్ గత శనివారం రాష్ట్రపతికి పంపినట్లు తెలిసింది. విశ్వసనీయవర్గాల సమాచారం ప్రకారం... స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల అంశం మంత్రివర్గ సమావేశంలో చర్చకు వచ్చినపుడు ఆర్డినెన్స్ ముసాయిదాను గవర్నర్ శనివారం రాష్ట్రపతి పరిశీలనకు పంపించినట్లు అధికారులు తెలిపారు. దీనిపై సుదీర్ఘ చర్చ అనంతరం... ముఖ్యమంత్రి, మంత్రులు సహా అధికార పార్టీ ప్రజాప్రతినిధులందరూ మూడు రోజుల పాటు దిల్లీలో మకాం

వేసి రాష్ట్రపతిని కలిసి ఆమోదం తెలపాలని కోరాలని, ఇతరత్రా ఒత్తిడి తేవాలని నిర్ణయించారు. అసెంబ్లీ ఆమోదించిన బిల్లులపై 90 రోజుల్లోపు ఏదో ఒక నిర్ణయం వెలువరించకపోతే ఆమోదం తెలిపినట్లుగానే భావించాల్సి ఉంటుందని ఇటీవల తమిళనాడుకు సంబంధించిన బిల్లుల విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపైనా మంత్రివర్గం చర్చించినట్లు సమాచారం. అయితే అది ఆ కేసు వరకే పరిమితమన్న అంశం తీర్పులో ఉందని అధికారులు చెప్పినట్లు తెలిసింది. న్యాయశాఖ అధికారులు కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేసినట్లు సమాచారం. అసెంబ్లీలో ఆమోదించిన బీసీ రిజర్వేషన్ బిల్లులు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉండటం, తాజాగా ఆర్డినెన్స్ ముసాయిదాను కూడా గవర్నర్ పంపినట్లు సమాచారం అందడంతో సీఎం, మంత్రులు, కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలంతా దిల్లీకి వెళ్లి ఒత్తిడి తేవాలని నిర్ణయించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఆగస్టు 5న బీసీ రిజర్వేషన్ బిల్లుల ఆమోదంలో జాప్యానికి నిరసనగా పార్టీ ఎంపీల ద్వారా వాయిదా తీర్మానం ఇప్పించాలని, 6న మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు కలిసి జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేయాలని, 7న ముఖ్యమంత్రి నేతృత్వంలో ప్రజాప్రతినిధులందరూ రాష్ట్రపతిని కలిసి బిల్లుల ఆమోదం కోసం వినతిపత్రం అందించాలని మంత్రివర్గం నిర్ణయించింది.

**అంతర్రాష్ట్ర చెక్‌పోస్టుల రద్దు**

రాష్ట్రంలో ఉన్న రవాణాశాఖ అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులను రద్దుచేయాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర సరిహద్దుల్లో మొత్తం 15 చెక్‌పోస్టులున్నాయి. జాతీయ రహదారులపై రవాణాకు ఇబ్బంది లేకుండా వాటిని తొలగించాలని అన్ని రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం సూచించింది. చెక్‌పోస్టుల సిబ్బంది ద్వారా కాకుండా ఇకపై వాహన్, అడ్వాన్స్ సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ కొనసాగనుంది. కోర్ తెలంగాణ అర్బన్ సిటీతో పాటు రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ కార్పొరేషన్లలో మైక్రోబ్రూవరీస్ ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మైక్రోబ్రూవరీస్ చట్టానికి పలు సవరణలు చేస్తూ నిర్ణయం తీసుకుంది.

# రైతులతో నేరుగా ఒప్పందాలు చేసుకోండి

- **మొదటి పేజి తరువాయి**

జోగులాంబ గద్వాల జిల్లా పత్తి రైతులకు రావాల్సిన పెండింగ్ బిల్లుల సమస్యపై సోమవారం సచివాలయంలో పర్యాటక, ఆబ్కారీశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి తుమ్మల సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ సంచాలకుడు గోపి, విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ అన్వేష్‌రెడ్డి, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, విత్తన కంపెనీల ప్రతినిధులు, రైతు సంఘాల నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ... “50 వేల ఎకరాల్లో పత్తి విత్తనోత్పత్తితో దేశంలోనే గద్వాల జిల్లా ప్రథమ స్థానంలో ఉంది. పత్తి సాగు చేసినవారికి నిధులు వెనువెంటనే ఇవ్వకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. విత్తన కంపెనీలు ఆర్గనైజర్లకు బాధ్యతలు అప్పగించి చేతులు దులిపేసుకొంటున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా రైతులతో నేరుగా ఒప్పందాలు చేసుకొని వెనువెంటనే బిల్లులు చెల్లించాలి” అని సూచించారు.

**పర్యాటక హబ్‌గా ఖమ్మం**

ఉమ్మడి ఖమ్మం జిల్లాను పర్యాటక, దేవాదాయ హబ్‌గా తీర్చిదిద్దాలని అధికారులను మంత్రి తుమ్మల ఆదేశించారు. మంత్రి జూపల్లితో కలిసి సోమవారం ఆయన సమీక్ష నిర్వహించారు. పాలేరు రిజర్వాయర్, నేలకొండపల్లి వద్ద ఉన్న బౌద్ధ స్తూపం, పర్ణశాల, భద్రాచలం దేవాలయం, కిన్నెరసాని ప్రాజెక్టు, కొత్తగూడెం వద్ద హరిత హోటల్, కనిగిరి హిల్స్, వైరా రిజర్వాయర్, వెలుగుమట్ల అర్బన్ పార్కుల అభివృద్ధి, ఖమ్మం ఖిల్లా వద్ద రోప్‌వే, ఖమ్మంలో కొత్తగా హరిత హోటల్ నిర్మించేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. ఖమ్మం సమీపంలోని అటవీ ప్రదేశంలో ఎకో టూరిజం అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

# రాష్ట్రంలో ‘ఎవర్‌వోల్ట్’ నైపుణ్య శిక్షణ కేంద్రం

- **మొదటి పేజి తరువాయి**

గురించి వారికి వివరించారు. పునరుత్పాదక విద్యుత్ రంగంలో నైపుణ్య శిక్షణ అందించేందుకు ఎవర్‌వోల్ట్ గ్రీన్ ఎనర్జీ సంస్థ అంగీకరించింది. ఆ సంస్థ ఛైర్మన్ సైమన్ టాన్‌తో మంత్రి లోకేశ్ సింగపూర్‌లో సోమవారం సమావేశమయ్యారు. ‘ఏపీలో సోలార్ సెల్స్, మాడ్యూల్, బ్యాటరీ తయారీ యూనిట్ ఏర్పాటు చేసే ప్రతిపాదనను పరిశీలించాలి. సౌర శక్తి నిల్వ ఆవిష్కరణలకు పరిశోధన, అభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు అవకాశాలు ఉన్నాయి. ఐటీఐలలో పునరుత్పాదక విద్యుత్ నైపుణ్య శిక్షణకు సహకారం అందించాలి. 2029 నాటికి ఏపీలో 160 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ సామర్థ్యం ఉండాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నాం. దీనికోసం ఇంటిగ్రేటెడ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ-2024 తీసుకొచ్చాం. రెన్యూ, సుజలాన్ వంటి ప్రముఖ కంపెనీలు రాష్ట్రంలో ఇప్పటికే కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి’ అని వివరించారు. సంస్థాగతంగా చర్చించాక ఏపీలో యూనిట్ ఏర్పాటు అంశాన్ని పరిశీలిస్తామని సైమన్ బదులిచ్చారు. ఒక ఐటీఐలో నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు ఆయన అంగీకరించారు. ఈ ఏడాది మార్చి నాటికి తమ సంస్థ గిగావాట్ ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించిందని.. 2026 నాటికి 3 గిగావాట్లను ఎవర్‌వోల్ట్ లక్ష్యంగా నిర్దేశించుకుందని పేర్కొన్నారు.

**ఎయిర్‌బస్ ప్రతినిధులతో చర్చ**

సింగపూర్ పర్యటన సందర్భంగా ఎయిర్ బస్ సంస్థ ఆసియా పసిఫిక్ ప్రెసిడెంట్ ఆనంద్ స్టాన్లీతో భేటీ అయిన మంత్రి లోకేశ్ రాష్ట్రంలో విమానాల నిర్వహణ.. మరమ్మతులు.. ఓవర్ హాలింగ్ (ఎంఆర్‌వో) సెంటర్ ఏర్పాటు చేయాలని ఎయిర్ బస్ సంస్థ ఆసియా పసిఫిక్ ప్రెసిడెంట్ ఆనంద్ స్టాన్లీని మంత్రి లోకేశ్ కోరారు. ‘భారత్‌లో విమానాల సంఖ్య ఎక్కువ. పొరుగు దేశాలైన శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్, భూటాన్, ఆగ్నేయాసియా మార్కెట్ల నుంచీ డిమాండ్ పెరుగుతోంది. భారత్‌లో 850 కంటే ఎక్కువ ఎయిర్‌బస్ విమానాలు సేవలు అందిస్తున్నాయి. దేశ వాణిజ్యంలో 65-70 శాతం వాటిదే. భారతదేశం ఎయిర్‌బస్‌కు అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఏకైక మార్కెట్. రాబోయే 20 ఏళ్లలో భారత్‌కు 1,750 విమానాలు అవసరమని అంచనా. దక్షిణాసియాలో ఎయిర్‌బస్‌కు ఏపీని ఎంఆర్‌వో హబ్‌గా చేసుకునే అవకాశం ఉంది. దీనికోసం సింగపూర్ ప్రమాణాలకు అనుగుణంగా ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. దీనివల్ల దేశంలోని విమానయాన సంస్థలకు ఫెర్రీ సమయం.. ఖర్చులు తగ్గడమే కాకుండా విమాన సేవలు మెరుగవుతాయి. ఏపీలో ఏర్పాటు చేసే కేంద్రం ద్వారా పొరుగు దేశాలకూ సేవలు అందించవచ్చు. ఏపీలో ఉన్న సౌకర్యాలను పరిశీలించి నిర్ణయం తీసుకోవాలి’ అని కోరారు.

### మరో 20 ఏళ్లు వైకాపా

# అధికారంలోకి రాదు

- **మొదటి పేజి తరువాయి**

ఎన్నికల్లో విజయానికి చంద్రబాబు, పవన్‌కల్యాణ్, భాజపా నేతలు కృషి చేశారు. పదవుల విషయంలో కార్యకర్తలు అసంతృప్తి చెందవద్దు. దామాషా ప్రకారం నామినేటెడ్ పోస్టులు వస్తాయి. కూటమిలోని పార్టీల నాయకులతో అపార్థాలు తలెత్తితే సమన్వయ కమిటీ చూసుకొంటుంది. కార్యకర్తలు స్పందించవద్దు. ఎన్నికల్లో అనకాపల్లి లోక్‌సభ స్థానాన్ని ఆశించాను. సీట్ల పంపకాల్లో కుదరకపోవడంతో పవన్‌కల్యాణ్ చెప్పగానే క్షణం ఆలోచించకుండా తప్పుకొన్నాను’ అని నాగబాబు చెప్పారు. విశాఖ దక్షిణం ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, డీసీసీబీ ఛైర్మన్ కోన తాతారావు పాల్గొన్నారు.

# పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన

పోలవరం - బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర ప్రభు త్వం కీలక ప్రకటన చేసింది. ఈ ప్రాజెక్టు పనులను ఇంకా చేపట్టలేదని ఆంధ్రప్రదేశ్ ప్రభు త్వం తెలిపిందని కేంద్రం పార్లమెంటుకు తెలియజేసింది. రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ అడిగిన ప్రశ్నకు కేంద్ర జల్ శక్తి శాఖ లిఖితపూర్వక సమాధానం ఇచ్చింది. సాంకేతిక, ఆర్థిక అంచనా కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రీ ఫీజిబిలిటీ నివేదికను కేంద్ర జల సంఘానికి అందించినట్లు తెలిపింది. ఈ ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరాలు లేవనెత్తుతూ లేఖ రాసినట్లు పార్లమెంటుకు తెలిపింది. ప్రాజెక్టుపై సంబంధిత అధికారులు, పరివాహక ప్రాంత రాష్ట్రాలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపింది.

# తెలంగాణ హైకోర్టుకు నలుగురు అదనపు జడ్జిల నియామకం

తెలంగాణ హైకోర్టుకు నలుగురు అదనపు న్యాయమూర్తులు నియమితులయ్యారు. దేశంలోని పలు హైకోర్టులకు చెందిన 19 మంది న్యాయమూర్తులు, అదనపు న్యాయమూర్తుల నియమకానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. సుప్రీంకోర్టు కొలీజియం పలువురు న్యాయవాదులు, జ్యుడీషియల్ ఆఫీసర్లను న్యాయమూర్తులుగా, అదనపు న్యాయమూర్తులుగా నియమించాలని సిఫార్సు చేసింది. దీనికి రాష్ట్రపతి ఆమోదముద్ర వేశారు. ఈ మేరకు కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ ప్రకటన విడుదల చేశారు. నియామకం పొందిన 19 మందిలో తెలంగాణ హైకోర్టుకు నలుగురు అదనపు న్యాయమూర్తులుగా గౌస్ మీరా మొహియుద్దీన్, చలపతిరావు సుద్దాల, వాకిటి రామకృష్ణారెడ్డి, గడి ప్రవీణ్ కుమార్ నియమితులయ్యారు. వీరితో పాటు మధ్యప్రదేశ్ హైకోర్టుకు ఏడుగురు న్యాయమూర్తులు, నలుగురు అదనపు న్యాయమూర్తులు, గౌహతి హైకోర్టుకు నలుగురు న్యాయమూర్తులు నియమితులయ్యారు.

# జైపాల్రెడ్డి రాజకీయ జీవితం ఆదర్శం

- **మొదటి పేజి తరువాయి**

ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జైపాల్ రెడ్డి విద్యార్థి నాయకుడి నుంచి జాతీయస్థాయి నాయకుడిగా ఎదిగారన్నారు. ఆయన నిరంతరం డెమోక్రసి గురించి కొట్లాడారని, ప్రజల సమస్యలపై పార్లమెంట్‌లో ఆయన పోరాటం చేసిన తీరు గొప్పదన్నారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ఆయన తమకు సలహాలు అందించారన్నారు. ఆయన కేంద్ర మంత్రిగా ఉన్నపుడు ఒత్తిడిలో కూడా విలువలతో కూడిన రాజకీయం చేశారన్నారు. మంత్రులు పొన్నం ప్రభాకర్?, కోమటిరెడ్డి వెంకట్?డ్డి మాట్లాడుతూ తాము కొత్తగా పార్లమెంట్?లో అడుగు పెట్టినప్పుడు జైపాల్?రెడ్డి వద్ద పార్లమెంటరీ విధానం గురించి తెలుసుకున్నామన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలోనూ ఎలా ముందుకు వెళ్లాలనే విషయమై ఆయన ఎంపీలకు సలహాలిచ్చే వారన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కూడా ఆయన పాత్ర కీలకమని పేర్కొన్నారు. హైదరాబాద్?కు మెట్రోతో పాటు ఇతర ప్రాజెక్టులను అందించి అభివృద్ధి చేసిన ఘనత ఆయనదే అన్నారు. మాజీ గవర్నర్? బండారు దత్తాత్రేయ స్ఫూర్తిస్థల్? వద్ద నివాళులర్పించి మాట్లాడారు. జైపాల్?రెడ్డి నాయకుడు మాత్రమే కాదు మంచి విమర్శకుడు కూడా అన్నారు. కేంద్ర మంత్రిగా మంచి విలువలతో కూడిన నిర్ణయాలు తీసుకున్నారని పేర్కొన్నారు. అవినీతిని సహించని వ్యక్తి జైపాల్ రెడ్డి అన్నారు.

## వాడీవేడిగా ఆపరేషన్ సిందూర్ పై చర్చ... విపక్షాలపై భగ్గుమన్న రాజ్ నాథ్ సింగ్

- **మొదటి పేజి తరువాయి**

రాజ్‌నాథ్ సింగ్ ఆపరేషన్ సిందూర్ విజయాన్ని గట్టిగా నొక్కి చెప్పారు. ఈ ఆపరేషన్‌లో ఒక్క భారతీయ సైనికుడికి కూడా హాని జరగలేదని ఆయన స్పష్టం చేశారు. “భారత సైన్యం ఎన్ని శత్రు విమానాలను కూల్చివేసింది? ఉగ్రవాద స్థావరాలు ధ్వంసం అయ్యాయా?” వంటి ప్రశ్నలు విపక్షం ఎందుకు అడగలేదని ఆయన ప్రశ్నించారు. ఒకవేళ ఈ వారు ఈ ప్రశ్నలు అడిగితే తమ వద్ద స్పష్టమైన సమాధానాలు ఉన్నాయని అన్నారు. జాతీయ భద్రతపై దృష్టి సారించాలని, సాయుధ దళాల స్థైర్యాన్ని దెబ్బతీయవద్దని ఆయన ప్రతిపక్షానికి సూచించారు. ఆపరేషన్ విజయం గురించి ఇప్పటికే తెలియజేసినట్లు ఆయన పునరుద్ఘాటించారు. ప్రతిపక్షం ప్రజా సమస్యలకు సంబంధించిన అర్థవంతమైన, బాధ్యతాయుతమైన ప్రశ్నలు అడగడమే వారి పాత్ర అని సింగ్ అన్నారు.

# రాష్ట్రం వెలుపల ఇంటర్ చదివినవారూ ‘లోకలే’

వైద్య విద్య ప్రవేశాల కౌన్సెలింగ్‌లో తమను ఏపీ స్థానికులుగా పరిగణించి, దరఖాస్తు చేసుకోవడానికి అనుమతించాలని కోరుతూ ఇంటర్మీడియట్ రాష్ట్రం వెలుపల చదివి, నీట్ రాసిన పలువురు అభ్యర్థులు అత్యవసరంగా దాఖలు చేసిన వ్యాజ్యాలపై సోమవారం హైకోర్టు విచారణ జరిపింది. పిటిషనర్లను రాష్ట్రంలో స్థానిక అభ్యర్థులుగా పరిగణించి వారి దరఖాస్తులను స్వీకరించాలని డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య, విజ్ఞాన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌ను ఆదేశించింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని, ఆ తర్వాత లోకల్, నాన్‌లోకల్ వ్యవహారంపై లోతైన విచారణ చేపడతామని స్పష్టం చేసింది. విచారణను వారం రోజులకు వాయిదా వేసింది.

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చీమలపాటి రవిలతో కూడిన ధర్మాసనం సోమవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. గుంటూరు జిల్లా ప్రత్తిపాడుకు చెందిన ఎస్కే కమరుద్దీన్, శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళికి చెందిన సనపల వెంకటరమణ, మరో 51 మంది నీట్ అభ్యర్థులు సోమవారం హైకోర్టులో అత్యవసరంగా వ్యాజ్యాలు వేశారు. వారి తరఫున న్యాయవాదులు కొర్రపాటి సుబ్బారావు, పీవీజీ ఉమేశ్‌చంద్ర వాదనలు వినిపించారు.

**పదో తరగతి వరకు ఇక్కడే చదివారు**

న్యాయవాది సుబ్బారావు వాదనలు వినిపిస్తూ ‘కమరుద్దీన్ 1 నుంచి 5వ తరగతి ప్రత్తిపాడు, 6 నుంచి 10 వరకు గుంటూరు, ఇంటర్ తెలంగాణలోని మేడ్చల్‌లో చదివారు. తల్లిదండ్రులు ఏపీలోనే నివసిస్తున్నారు. ఈ నేపథ్యంలో పిటిషనర్ రాష్ట్రంలో స్థానిక అభ్యర్థి అవుతారు’ అన్నారు. 52 మంది అభ్యర్థుల తరఫున న్యాయవాది పీవీజీ ఉమేశ్‌చంద్ర వాదనలు వినిపిస్తూ ‘పిటిషనర్లందరూ 1 నుంచి 10వ తరగతి వరకు ఏపీలోనే చదివారు. ఆధార్, నివాస ధ్రువపత్రాలు ఏపీవే ఉన్నాయి. తల్లిదండ్రులు ఇక్కడే నివసిస్తున్నారు. ఇంటర్మీడియట్ రాష్ట్రం వెలుపల చదివారనే కారణంతో నాన్‌లోకల్‌గా పరిగణిస్తున్నారు. నీట్ పరీక్ష రాసేనాటికి విద్యార్థులు వరుసగా నాలుగేళు ఏపీలో చదివి ఉండాలని లేదా ఏపీలో నివసించి ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం జీవోలు జారీ చేయడం చట్టవిరుద్ధం. పిటిషనర్లను ఏపీ స్థానిక అభ్యర్థులుగా పరిగణించి వైద్య విద్య ప్రవేశాలకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించండి’ అని కోరారు. ఎన్టీఆర్ విశ్వవిద్యాలయం తరఫు న్యాయవాది టీవీ శ్రీదేవి వాదనలు వినిపిస్తూ.. లోకల్, నాన్ లోకల్ అభ్యర్థులను గుర్తించేందుకు రాష్ట్రప్రభుత్వం ఇటీవల జీవోలు జారీ చేసిందన్నారు. నీట్ పరీక్ష రాసేనాటికి విద్యార్థులు వరుసగా నాలుగేళ్లు ఏపీలో చదివి ఉండాలని లేదా ఏపీలో నివసించి ఉండాలన్నారు. వివరాలతో కౌంటర్ వేసేందుకు సమయం కావాలని కోరారు.

# వ్యవసాయానికి ఏపీలో రైతులకు కూటమి ప్రభుత్వ డ్రోన్ సాయం

**సీ కే న్యూస్,కోటబొమ్మాళి, శ్రీకాకుళం జిల్లా.ప్రతినిధి జామి గోవిందరావు.జూలై 28,** శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం నందిగాం మండలం నరేంద్ర పురం రైతులకు డ్రోన్ పంపిణీ చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుగారు.డ్రోన్ పంపిణీ కార్యక్రమంలో కార్యకర్తలు మరియు రైతులు పాల్గొన్నారు.80 శాతం సబ్సిడీతో రైతు బృందాలకు అందిస్తున్న కూటమి ప్రభుత్వం.సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు ఉపయోగించుకొవాలని సూచించారు.సమయం ఆదాతో పాటు సాగు ఖర్చు కూడా తగ్గుతుంది అని రైతులకు తెలియజేశారు.రైతులకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశారు.

# విద్యను మళ్లీ ప్రారంభించుకోండి.

- ఓపెన్ స్కూల్ ద్వారా భవిష్యత్తు నిర్మించుకోండి.
- అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ .



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 28,** ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ పరిస్థితుల కారణంగా పాఠశాల స్థాయిలోనే చదువును మానివేసినవారికి లేదా పదోతరగతి పూర్తయిన తర్వాత ఇంటర్మీడియట్ చదువు కొనసాగించ లేక పోయిన వారికి తెలంగాణ రాష్ట్ర ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) మళ్లీ చదువుకునే అవకాశాన్ని కల్పిస్తోంది జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ వారు రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ విధానంలో చేరినవారు తమ ఉపాధి మార్గాలను వదులుకోకుండా ఖాళీ సమయాల్లో పాఠ్యాంశాలను అధ్యయనం చేస్తూ, పరీక్షలలో ఉత్తీర్ణులై ప్రామాణికమైన విద్యార్హతను పొందవచ్చు అని తెలిపారు. రెగ్యులర్ పాఠశాలలలో చదివినవారి సర్టిఫికెట్లతో సమానమైన గుర్తింపు ఓపెన్ స్కూల్ సర్టిఫికెట్లు కలిగి ఉంటాయి అన్నారు. ఓపెన్ విధానంలో కేవలం ఐదు సబ్జెక్టులతో పదో తరగతి లేదా ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించవచ్చు అని, ఇంటర్మీడియట్‌ను ఒకే సంవత్సరంలో పూర్తి చేసుకునే అవకాశమూ ఉంటుంది అన్నారు. విద్యార్థులకు అవసరమైన పాఠ్య పుస్తకాలను ఓపెన్ స్కూల్ కేంద్రాల ద్వారా ఉచితంగా అందజేస్తారు అని తెలియజేశారు.

ఓపెన్ స్కూల్‌లో అడ్మిషన్ పొందేందుకు 2025 ఆగస్టు 31 నాటికి 14 సంవత్సరాలు నిండినవారు పదోతరగతికి అర్హులు కాగా, 15 సంవత్సరాలు వయస్సు నిండినవారు, పదోతరగతి ఉత్తీర్ణులైన వారు ఇంటర్మీడియట్‌కు అర్హులు. వయస్సు ధృవీకరణ పత్రంగా టి.సి., రేషన్ కార్డు లేదా సంబంధిత అధికారులిచ్చిన పుట్టినతేదీ ధృవీకరణ పత్రం సరిపోతుంది అని తెలిపారు . అపరాధ రుసుము లేకుండా దరఖాస్తులు 31 జూలై 2025 లోపు స్వీకరించబడతాయి అన్నారు. అనంతరం 01 ఆగస్టు 2025 నుండి 28 ఆగస్టు 2025 వరకు అపరాధ రుసుముతో దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. పదోతరగతికి రూ.100, ఇంటర్మీడియట్‌కు రూ.200గా రిజిస్ట్రేషన్ రుసుము నిర్దేశించబడింది. ఆసక్తి గలవారు మరిన్ని వివరాలకు %షషష.వశ్రీఖఅస్త్రుఖుశీజూవఅంఎష్ట్రశీశీశ్రీ.శీతీస్త్ర% వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు లేదా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ మద్దినేని పాపారావును సెల్ నెంబర్ 8008403522 లో సంప్రదించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన,మద్దినేని పాపారావు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్, జిల్లా వైద్యశాఖ అధికారి జయలక్ష్మి, డిప్యూటీ జెడ్పి సీఈవో చంద్రశేఖర్, పరిశ్రమల శాఖ అధికారి పృథ్వి మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక లారీలు వల్ల ధ్వంసం అయిన రోడ్లను మరమ్మత్తులు చేయాలి.

- ఇసుక రీచ్ యజమానులతో లాలూచీ పడుతున్న అధికార, ప్రతిపక్ష ప్రజాప్రతినిధులు..
- తక్షణమే ఇసుక లారీలను నిలుపుదల చేయాలి.
- ఇసుక లారీల ప్రమాదాల నుండి ప్రజలను కాపాడాలి.
- సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోకో.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 28,** ఇసుక లారీలువల్ల ధ్వంసమైన రోడ్లను మరమ్మతులు చేయాలని, అధికార ప్రతిపక్ష ప్రజా ప్రతినిధులు ఇసుక రీచ్ యజమానుల తో లాలూచీ పడుతూ భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధిని తుంగలో తొక్కుతున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి, కారం పుల్లయ్య లు అన్నారు. సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యం లో ఇసుక లారీల వల్ల ధ్వంసం అవుతున్న రోడ్లు మరమ్మత్తులు చేయాలని, నియోజవర్గంలోని ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వీడాలని కోరుతూ భద్రాచలం బ్రిడ్జి సెంటర్లో రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గం లో దుమ్ముగూడెం, చర్ల,వెంకటాపురం మండలాల్లో అధికార,ప్రతిపక్ష పార్టీల నేతల అండ దండలతో నిర్వహిస్తున్న ఇసుకరీచుల కారణంగా నియోజకవర్గంలోని రోడ్లు మొత్తం ధ్వంసం అవుతున్నాయని ఈ సమస్య పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. అనేకమార్లు స్థానిక ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడం లేదని అన్నారు. ఇసుక లారీలు వందల సంఖ్యలో ప్రయాణం చేయడం వల్ల రోడ్లపై అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. తక్షణమే ప్రభుత్వం రోడ్లు మరమ్మత్తులు చేయడం కోసం నిధులు కేటాయించి రోడ్లు మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. ఇసుకరీచుల కారణంగా దెబ్బతింటున్న నియోజకవర్గం అభివృద్ధి పట్ల అధికార ప్రతిపక్ష నాయకులు కళ్ళు తెరవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు పి సంతోష్ కుమార్ డి సీత లక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి అజయ్ కుమార్ భూపేంద్ర యు జ్యోతి, బి కుసుమ, ఎస్ డి ఫిరోజ్, నకరికంటి నాగరాజు, డి రాఘవయ్య,కనక శ్రీ,కుంజ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు...

# పత్తి మధ్య మునగ నాటండి.. లాభాలను రెట్టింపు చేసుకోండి..

## రైతులకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య సూచనలు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్), జూలై 28,** పత్తి పంట మధ్య మునగ సాగు చేయడం ద్వారా లాభాలను రెట్టింపు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ని రైతులకు సూచించారు. జిల్లాలోని రైతులకు వ్యవసాయంలో అత్యధిక లాభాలు గడించి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కలెక్టర్ కొన్ని ముఖ్యమైన సూచనలు మరియు సలహాలు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సీజన్‌లో రైతులు శ్రమించి మంచి పంటలు పండించుకుంటూ వ్యవసాయాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నారు అన్నారు. అయితే ఇంకా కొన్ని అవకాశాలను రైతులు వినియోగించుకోవాల్సిన అవసరం ఉంది అని తెలిపారు. ముఖ్యంగా మునగ సాగు గురించి గత సంవత్సరంలో మేము చేసిన అవగాహన కార్యక్రమాల వల్ల జిల్లాలో దాదాపు 100 ఎకరాల్లో మునగ సాగు జరిగింది. అలాగే, పత్తితో పాటు మునగను అంతరపంటగా వేసిన రైతుల సంఖ్య కూడా 300 ఎకరాలకు చేరుకుంది. అయినప్పటికీ ఈ పంటలో ఇంకా విస్తృతంగా అవకాశాలున్నాయి అన్నారు.

ప్రస్తుతం రైతులు నాటిన పత్తి జనవరి%-%ఫిబ్రవరి మధ్య కాలంలో పంట తీసుకునే దశకు చేరుతుంది. ఇదే సమయాన్ని ఉపయోగించుకుని ఇప్పటి నుంచే మునగ మొక్కల తయారీకి సిద్ధం కావాలని రైతులకు కలెక్టర్ సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు విత్తనాలు, ప్లాస్టిక్ బ్యాగులు పొందవచ్చు. ఇంటి వద్దే మట్టి, ఎరువుతో కలిపి వీటిలో విత్తనాలు నాటి రెండు మూడు నెలల్లో మంచి మొక్కలు తయారు చేయవచ్చు అని అన్నారు . ఆ మొక్కలను సెప్టెంబరు నాటికి వర్షాలు తగ్గిన అనంతరం పత్తి పొలాల మధ్యలో నాటితే అది పంటగా మేలుచేస్తుంది. ఇది మనకు ఇప్పటికే టేకులపల్లి ప్రాంతంలో హైజా అనే ఆదివాసి ఆదర్శ రైతుల ద్వారా చూపబడిన సాఫల్యమైన పద్ధతి అని తెలిపారు. మునగ సాగు ద్వారా రైతులు ఆదాయం మరియు ఉపాధి రెండింటినీ సాధించవచ్చు. ఉదాహరణకు వెయ్యి చెట్లు నాటి ప్రతి చెట్టుకు కనీసం 100 కాయలు కాసినా, ఒక్కొక్క కాయకు రూ.2 రేటు వచ్చినా దాదాపుగా రూ.2 లక్షల వరకు ఆదాయం పొందవచ్చు. అంతేకాకుండా ఆకులు కూడా మార్కెట్లోకి అమ్మితే కిలోకు రూ.10 వరకు రేటు దొరుకుతుంది. మార్కెటింగ్ లో ఎలాంటి సమస్యలూ ఉండవు. ఇప్పటికే మన జిల్లాలో మునగ సాగు చేస్తున్న రైతులు మార్కెటింగ్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. ఇతర ఉపాధి అవకాశాల విషయానికొస్తే, మునగ చెట్లకు ఆధారంగా తుమ్మ చెట్లు లేదా వేరే కర్రలను మునగ మొక్కలకు ఆధారంగా గుంతలు తీసి ఏర్పాటు చేయడం ద్వారా ఉపాధి హామీ పథకం ద్వారా రూ.19,000 వరకు లాభం పొందవచ్చు. ఈ విధంగా రైతులు తమ పొలంలో పనిచేసుకుంటూ ఉపాధి హామీ పథకం ద్వారా ఆదాయాన్ని కూడా సమకూర్చుకోవచ్చన్నారు.

డ్రోన్ స్ప్రే వాడటం ద్వారా మందుల పిచికారీ, యూరియా స్ప్రే లాంటి పనులు సులభంగా చేయవచ్చు. యూరియా బస్తాల కోసం పోటీ చేయాల్సిన అవసరం లేకుండా నానో యూరియా వాడితే మొక్కలకు నేరుగా అవసరమైన పోషకాలు అందుతాయి.

అలాగే బోర్ వెల్ పక్కన ఒక కుంట లో ఫామ్ పౌండ్ తవ్వించుకోవడం ద్వారా మంచి భూగర్భ జలాలు అభివృద్ధి పరుచుకోవటంతో పాటు భవిష్యత్ తరాలకు నీరు అందించవచ్చు. ఈ ఫామ్ పౌండ్ ను కూడా ఉపాధి హామీ పథకం ద్వారా ఉచితంగా నిర్మించవచ్చన్నారు. వరిగడ్డి ని వాడుకుంటూ పుట్టగొడుగు సాగు చేపట్టి మంచి ఆదాయం పొందవచ్చు అన్నారు . చేపల పెంపకం కోసం ఎకరాలు ఎకరాలు తవ్వవలసిన అవసరం లేకుండా ఒకే కుంటలో తక్కువ ఖర్చుతో చేపల పెంపకం చేపట్టి పది రెట్ల ఆదాయం పొందే అవకాశాలున్నాయి.

మొక్కజొన్న పండించే రైతులు నీటి సౌకర్యం ఉంటే ఆయిల్ ఫామ్ సాగు చెప్పు చేపట్టాలని దానితో అత్యధిక లాభాలు పొందటంతో పాటుగా ప్రభుత్వం అనేక రకాల సబ్సిడీలను అందిస్తుందని ఇది రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు.

వెదురు సాగుపై కూడా రైతులు దృష్టి పెట్టాలి అని కలెక్టర్ సూచించారు . ఒక ఎకరాలో సుమారు 160 మొక్కలు నాటి మూడు నాలుగు సంవత్సరాల్లోనే మంచి ఆదాయం పొందవచ్చు అన్నారు. మధ్యలో అంతరపంటలు వేసుకోవడం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందవచ్చు. దీనిలో అంతర్ పంటగా అదనంగా చెట్లు నాటితే మేతకు కూడా ఉపయుక్తంగా ఉంటాయి అన్నారు.

మన జిల్లాలో దాదాపు 2.5 లక్షల మేకలు ఉన్న నేపథ్యంలో మేత అవసరాన్ని తీర్చేందుకు ఇది చక్కటి పరిష్కారం. మేక పాల ఉత్పత్తి ఆధారంగా లెక్కిస్తే ఉన్నదాంట్లో పది శాతం మేక పావు లీటర్ పాలను ఇచ్చిన కూడా ఈ రంగం నుండి సంవత్సరానికి రూ.10-12 కోట్లు వరకు ఆదాయం పొందడం సాధ్యం అవుతుందన్నారు.

పట్టు సెరికల్చర్ పై ఆదివాసీ రైతులు దృష్టి పెట్టాలి. ఇందులో 90% సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుంది. తక్కువ స్థలంలో ఎక్కువ ఆదాయం పొందగలిగే ఈ రంగాన్ని ప్రారంభించేందుకు ఇప్పటినుంచే ప్రణాళికలు వేయాలి అన్నారు. త్వరలోనే మేము ఈ అన్ని అవకాశాలపై ప్రత్యేకంగా శిక్షణ, అవగాహన కార్యక్రమాలు ప్రారంభించబోతున్నాము. అప్లికేషన్లు, సమాచారం, మరియు ఫోన్ నంబర్లను కూడా అందుబాటులోకి తీసుకొస్తాము కలెక్టర్ తెలిపారు.

రైతులందరూ సెప్టెంబర్ నాటికి మునగ సాగు, వెదురు సాగు, చేపల పెంపకం, పుట్టగొడుగులు, సెరికల్చర్ వంటి విభిన్న వ్యవసాయ కార్యకలాపాలను పరిశీలించి, అనుసరించాలి. ఇది రైతుల ఆదాయాన్ని మెరుగుపరచడమే కాకుండా, ఉపాధిని పెంచే మార్గం కూడా అవుతుంది. మన గ్రామాల్లో అభివృద్ధి దిశగా తీసుకునే కీలక అడుగు ఇదే అవుతుంది కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# సింగరేణి ఉద్యోగులకు శాలరీ ఎకౌంటు పంజాబ్ నేషనల్ బ్యాంక్ లో కలిగినవారికి యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కవరేజ్ 1.25 కోట్లు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 28,** సింగరేణి యాజమాన్యం వారు ఉద్యోగుల సంక్షేమం అలాగే వారి శ్రేయస్సు కొరకు ఇంతగానో కృషి చేస్తుంది అందులో భాగంగా సింగరేణి యాజమాన్యం వారు గతంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా వారితో వారి బ్యాంకు నందు శాలరీ ఎకౌంటు కలిగి ఉన్న సింగరేణి ఉద్యోగులస్తుల కు యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కవరేజ్ ను కోటి రూపాయల నుండి కోటి 25 లక్షల రూపాయల వరకు ఇచ్చేలా ఒప్పందం చేసుకుమారు.

నూతనంగా సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం ఆధ్వర్యంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారితో యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కవరేజ్ పై కోటి 25 లక్షల యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కవరేజ్ పై ఒప్పందం చేసుకున్నారు. కావున ఉద్యోగస్తులందరూ వారి అనుకూలతను బట్టి పై తెలిపిన బ్యాంకులలో మరియు నూతనంగా ఒప్పందం జరిగిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ నందు వారి శాలరీ ఎకౌంటును కలిగి ఉన్నట్లయితే దురదృష్టవశాత్తు ఏమైనా యాక్సిడెంట్ ప్రమాదాల జరిగి మరణించిన ఉద్యోగస్తుల కుటుంబాల కు పై తెలిపిన యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కరేజ్ క్రింద బ్యాంకు నుండి వారి కుటుంబ సభ్యులకు రూపాయలు కోటి నుండి కోటి 25 లక్షలు కవరేజ్ ప్యాక్ గా ఇవ్వడం జరుగుతుందని




కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు తెలియజేసారు. అలాగే ఈ అవకాశాన్ని ఉద్యోగస్తులు అందరూ తప్పక సద్వినియోగ పరచుకోవాల్సిందిగా సూచించారు.

# భద్రాద్రి ప్రజల ఆశలు నెరవేర్చలేక పోతున్న కాంగ్రెస్..

**20 నెలల కాలంగా కరకట్ట పనులు అవుతూనే ఉన్నాయి.. మరి ఎప్పుడు పూర్తవుతుంది.**

**రెడ్డి సత్రం రోడ్లు రిటైనింగ్ వాల్ కూలిన పట్టించుకోవడంలో ప్రభుత్వ విఫలం..**

**గత ప్రభుత్వంలో కేటాయించిన నిధులు తప్ప. కాంగ్రెస్ భద్రాచలానికి ఏమి నిధులు ప్రకటించింది..**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో భద్రాచలం మండలం పై గులాబీ జెండా ఎగరాలి**

**స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఇచ్చిన హామీలు అమలు చేయాలని నిలదీస్తూ, 420 హామీలు అమలు చేయాలని డిమాండ్ చేయాలి..**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 28,** భద్రాచలం పట్టణం పర్యటనకు వచ్చిన పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మాట్లాడుతూ భద్రాద్రి ప్రజల ఆశలు నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలమైందని.. గత ప్రభుత్వంలో కేరాయించిన కరకట్ట నిర్మాణ పనుల నిధులు పక్క దారి పట్టాయని ఇప్పటివరకు కడుతూనే ఉన్నారని. రెడ్డి సత్రం రోడ్లో కరకట్ట రిటైలింగ్ వాలు కూలిపోయి ప్రజలు భయబ్రాంతులకు గురవుతుంటే కనీసం ప్రభుత్వం పట్టించుకోనే స్థితిలో లేదని అన్నారు. భద్రాచలం అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి చేసిందో 28 నెలల కాలంలో ప్రజలకు చెప్పాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు కష్టాలు పెరిగాయని, స్థానిక ఎన్నికల్లో భద్రాచలం మండలం పైన గులాబీ జెండా ఎగరాలని కార్యకర్తలు అందరూ సంసిద్ధంగా ఉండి 420 హామీలు అమలు కొరకు ప్రజలు చైతన్యవంతం చేయాలని ప్రజాక్షేత్రం లో కాంగ్రెస్ వైఫల్యాన్ని ఎండగట్టాలని కోరారు...

ఈ సమావేశంలో నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ మానే రామకృష్ణ,మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్,కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, మండల సీనియర్ నాయకులు పోల్లం జయ ప్రేమ్ కుమార్, అయినాల రామకృష్ణ,సోషల్ మీడియా అధ్యక్షులు మంది నాగేశ్వరరావు,బాసిబోయిన మోహన్ రావు, దుమ్ముగూడెం మండల నాయకులు రావులపల్లి పృథ్వి, లంక పల్లి విశ్వనాథ్,మహిళా నాయకులు ప్రియాంక తదితరులు ఉన్నారు

# లక్కినేనిసుబ్బమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న కొత్తగూడెం మాజీ మునిసిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 28,** కొత్తగూడెం ప్రముఖ న్యాయవాది లక్కినేని దుర్గారావు మాతృమూర్తి లక్కినేని సుబ్బమ్మ దశదినకర్మలకు భద్రాచలం గోదావరి ఇన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం మునిసిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి హాజరై లక్కినేని సుబ్బమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, జూలూరుపాడు మున్నూరుకాపు మాజీ మండల అధ్యక్షులు ఎంపీటీసీ రోకటిసురేష్, ఉమ్మడి జిల్లాల స్టాఫ్ రిపోర్టర్ డైలీ భారత్ న్యూస్ గుమ్మడి మహేష్, రాంప్రసాద్, సృజన, షణ్ముఖ సాయి, నాగరాజు, పూర్ణచందర్, నవనీత్, అమన్, సిద్దు పాల్గొన్నారు.

# ఫీజులు చెల్లించకపోతే సచివాలయం ముట్టడిస్తాం.

- విద్యార్థులకు ట్యూషన్ ఫీజులు చెల్లించకపోతే ఊరుకునేది లేదని హెచ్చరిక.
- రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లు నిర్వహిస్తాం.
- వేలాదిమంది విద్యార్థులతో భారీ ప్రదర్శన.
- డాక్టర్ వివేక్, డిఎస్ఎఫ్ఐ జాతీయ కన్వీనర్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 28,**భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (డిఎస్ఎఫ్ఐ), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న 8600 కోట్ల రూపాయల స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్, డైట్ బిల్లులు విడుదల చేయాలని, పలు విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని చలో కలెక్టరేట్ నిర్వహించారు. తొలుత కెఎస్ఎం ఇంజనీరింగ్ కళాశాల మైదానం నుంచి నూతన కలెక్టరేట్ కార్యాలయం వరకు వేలాది మంది విద్యార్థులతో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిఎస్ఎఫ్ఐ జాతీయ కన్వీనర్ డాక్టర్ వివేక్ మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 8600 కోట్ల రూపాయల స్కాలర్షిప్స్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, బడ్జెట్ ప్రైవేట్ కళాశాలలో మూతపడుతున్నాయని, యాజమాన్యం తీవ్ర ఇబ్బందులకు లోనవుతున్నారని, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజులు నియంత్రించాలని, 5 నెలల కాలంలో పెండింగ్లో ఉన్న డైట్ బిల్లులు విడుదల చేయాలని, రాష్ట్రంలో రెగ్యులర్ ఎంఈఓ డిఈఓ పోస్టులను భర్తీ చేయాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 20,000 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, విద్యాశాఖ మంత్రి నియమించాలని, రాష్ట్ర యూనివర్సిటీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, అద్దెభవనాల్లో నిర్వహిస్తున్న గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, ఇంటర్మీడియట్ విద్యార్థుల కు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో పెండింగ్లో ఉన్న మధ్యాహ్న భోజన పథక పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని, గురుకులాల్లో విద్యార్థుల ఫుడ్ పాయిజన్ ఘటనలపై విచారణ జరిపించాలని, విద్యార్థుల మరణాలను ఆపాలని కోరారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని కోరారు. రాష్ట్రంలోనున్న ఆదర్శ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. కార్యక్రమం లో డీఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు బి వీరభద్రం, కేళోత్ సాయికుమార్, మాలోత్ శాంత్ కుమార్, గుగులోత్ సూర్య ప్రకాష్, భూక్య శ్రీకాంత్, సిహెచ్ రామచరణ్, గుగులోత్ శివ వర్మ, దేవేందర్, వీరేష్, దినేష్, దిలీప్, జవహార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ధర్మసాగర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభ .





**సీకే న్యూస్ జూలై 28 సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**భారతరత్న, భారత మిస్సైల్ మాన్ గా పిలువబడే డాక్టర్ అబ్దుల్ కలాం పదవ వర్ధంతిని పురస్కరించుకొని "నివాసయోగ్యమైన భూగోళ పరిరక్షణ" అంశంపై ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆరు విభజిత జిల్లాల పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, లీడ్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించగా, అందులో ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నుండి 9 మంది విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎన్నికయ్యారు. ఇదే అంశాల ఫాతిమా నగర్ లోని బాలవికాస కేంద్రంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సదస్సులో పాల్గొన్నారు . ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం పదో వర్ధంతి సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ ధర్మ ప్రకాష్ అధ్యక్షతన" భారత దేశ ప్రగతికి అబ్దుల్ కలాం విజన్" అను అంశాల నిర్వహించిన సదస్సులో విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత ,పద్మజ, ప్రసన్న ,రమ్యశ్రీ, సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి.

పాల్వంచ సొసైటీ చైర్మన్,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 28,**గ్రామాల అభివృద్ధికి రాజకీయాలకు, కులాలకతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని పాల్వంచ సొసైటీ చైర్మన్,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం జగన్నాథపురం పంచాయతీ కార్యాలయంలో పిసా గ్రామసభ నిర్వహించారు. జగన్నాథపురం గ్రామంలోని ఏ-1 లిక్కర్ షాపు కాల పరిమితి ఆగస్టులో ముగుస్తుండగా 2025-26 సంవత్సరమునకు తిరిగి లిక్కర్ షాప్ ఏర్పాటు చేయుటకు పిసా గ్రామసభ ఏర్పాటు చేసి ఈ నెల 31వ తేదీకి తిరిగి వాయిదా వేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక వసతుల కల్పన కు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో పెద్దమ్మ తల్లి గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ఎక్సైజ్ ఎస్సై సరిత, పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ బి నారాయణ, పంచాయతీ కార్యదర్శి చెన్నకేశవరావు, పెసా కమిటీ సభ్యులు బానోతు కుమార్, ధర్మ సోత్ రమేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న ధర్మ సోత్ సేవియా, బాబురావు, వెంకటేష్, బిచ్చ, బానోతు బాలాజీ, చింటూ, తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి.

- పని గంటలు పెంచే 282 జీవోను రద్దు చేయాలి
- ఈనెల 31న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాను జయప్రదం చేయండి
- ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ( టీయుసిఐ )





**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి (వెంకటేష్) జూలై 28,**రాష్ట్ర మహాసభ పిలుపులో భాగంగా ఈరోజు గిరిజన కార్పొరేషన్ (జిసిసి)లో గోడం ఇంచార్జ్ వీరేశం కి, వినతి పత్రం అందజేశారు. అనంతరం హమాలి సెక్రటరీ బోల్ల సీతారాములు అధ్యక్షతన జరిగిన సభలో ఇల్లందు ఏరియా అధ్యక్ష కార్యదర్శులు పాయం వెంకన్న మల్లెల వెంకటేశ్వర్లు

పాల్గొని మాట్లాడుతూ హమాలీలకు ఉపాధి భద్రతతో కూడిన సమగ్రమైన చట్టం ఏర్పాటు చేయాలన్నారు.

రాష్ట్రంలో 3 లక్షలకు పైగా వివిధ రంగాల్లో వ్యవసాయ మార్కెట్ రైస్ మిల్ సివిల్ సప్లై ఎఫ్ సీఐ ప్రభుత్వ ప్రైవేట్ గోదాం ఎయిర్ హౌస్ ఆర్టిసి ట్రాన్స్పోర్ట్ బజార్ (హమాలి) కార్మికులు వీరిని కొన్ని ప్రాంతాలలో జట్టు , మూట , కలాసి , హమాలి , దడవాయి లాంటి పేర్లతో పిలుస్తారు. వీరికి పాలకులు నేటికీ ఎటువంటి చట్టబద్ధమైన హక్కులు రూపొందించక పోవడం కార్మికుల పైన పాలకవర్గాలకు ఎంత చిత్తశుద్ధి ఉన్న దో మనకు అర్థమవుతున్నది. ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటాలలో వీరు ముందున్నారు తెలంగాణ రాష్ట్రం 2014 లో ఏర్పడింది ఆనాటి నుండి నేటి వరకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి హమాలీ కార్మికుల సమస్యలపై అనేకసార్లు మంత్రులకు ఎమ్మెల్యేలకు అధికారులకు వద్దకు తీసుకువెళ్లిన నేటి వరకు ఏమాత్రం చట్టాలను చేయడంలో ప్రభుత్వాలు చొరవ చూపడం లేదు.గత ప్రభుత్వాల వెలుగులో నేటి రేవంత్ రెడ్డి సర్కారు కూడా నడుస్తున్నదన్నారు.

కేంద్ర ప్రభుత్వం అసంఘటితరంగా కార్మికుల సమస్యల అధ్యయనం కొరకు అమృతసేన్ కమిషన్ను నియమించింది ఈ కమిషన్ రిపోర్టు ప్రకారం కేంద్ర ప్రభుత్వం 2008లో ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్ర కార్మికుల స్థితిగతులు పరిశీలించి రూల్స్ రూపొందించుకోవాలని సూచనలు చేసిన 17ఏళ్లు గడుస్తున్నా వీరిపై కన్నెత్తి చూడకపోవడం బాధాకరమని అన్నారు.

పొద్దంతా మూటలు మోసి పనిచేసిన పూట గడవడం లేదన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హమాలీ కార్మికుల పట్ల తమ చిత్తశుద్ధిని నిరూపించుకొని పీఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ తో పాటు ఉపాధి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం 282 జీవోను తెచ్చి పని గంటల మోపుతుందని దీని రద్దు చేయాలని కోరారు. కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. ఇన్సూరెన్స్ పెన్షన్ కనీసం 9000 ఇవ్వాలని ఈ నెల 31న తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్ల కార్యాలయం ముందు ధర్నా నిర్వహించాలని పిలుపునిచ్చారని ఈ పిలుపులో అధిక సంఖ్యలో హమాలీ కార్మికుల పాల్గొని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా సహాయ కార్యదర్శి వేముల గురునాథం,హమాలి ద్దడ్వాయి బొల్లి రవి, మోటార్ సంపత్ శ్యామ్ భాజ్య శ్రీను రాజశేఖర్ రామ చంద్రు ఉపేందర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో పోలీసుల అలర్ట్..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / అశ్వాపురం ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై.28,** మావోయిస్టు వారోత్సవాలు సోమవారం నుండి ఆగష్టు 3 వరకు జరగనున్నాయి. మావోయిస్టు సంస్కరణ వారోత్సవాల నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు సోమవారం సిఐ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా అశ్వాపురం మండలంలో పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీ చేపట్టారు. అనుమానం ఉన్న వాహనాలను సీజ్ చేసి అందులో ఉన్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.ఐ

# తల్లాడలో ప్రజావాణి కార్యక్రమం..



**ఖమ్మం,తల్లాడ, జూలై 28 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**

తల్లాడ తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు హాజరయ్యారు. మండలంలో ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజావాణిలో భూభారతికి సంబంధించిన వినతి పత్రాలు అధికంగా వచ్చినట్లు తెలిపారు. భూభారతి సమస్యలను దశలవారీగా పరిష్కరించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్ బాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 204 పండ్ల మొక్కలను నాటిన సింగరేణి సి ఎండి ఎన్. బల రామ్.

- ఈ మొక్కలతో కలిపి ఇప్పటి వరకు సీఎండి ఒక్కరే నాటిన మొక్కలు 19,775.
- పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి సీఎండి బలరామ్

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 28,**సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండి ఎన్ బలరామ్ సోమవారం కొత్తగూడెం బంగ్లోస్ ఏరియా లో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా 204 మొక్కలను స్వయంగా నాటారు. బలరాం 2019 జూన్ 05 ప్రపంచ పర్యావరణ దినోత్సవనాడు 108 మొక్కలు నాటి అప్పటినుండి తాను ఒక్కరే సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో మొక్కలు నాటుతూ వస్తున్నారు సోమవారం నాటిన మొక్కలతో కలిపి ఆయన ఇప్పటి వరకు 19775 మొక్కలను నాటడం విశేషం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మొక్కలు నాటే కార్యక్రమంలో కార్మికులను ఉద్యోగులను వారి కుటుంబ సభ్యులను కూడా భాగస్వామ్యులను చేయాలని

పర్యావరణ పట్ల గల అభిమానంతోనే తాను మొక్కలు నాటుతూ వస్తున్నానని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ కేవలం ప్రభుత్వ సంస్థల బాధ్యతగా భావించకూడదని ప్రతి ఒక్కరు తగువంతుగా కనీసం మూడు మొక్కలు నాటాలన్నారు. పండ్ల మొక్కలను పెంచడానికి ఎవరైనా ముందుకొస్తే వాటిని సింగరేణి సంస్థ ఉచితంగా అందిస్తుందని పేర్కొన్నారు. ఇప్పటివరకు సమీప గ్రామాలలో 2 కోట్ల 29 లక్షల పండ్ల మొక్కల్ని ప్రజలకు పంపిణీ చేశామని, సమీప గ్రామాల్లో ప్రజలు వీటిని పెంచుతూ ఫలాలను పొందుతున్నారని తెలిపారు. సింగరేణి సంస్థ ఇప్పటికి ఐదు కోట్ల 47 లక్షల మొక్కలను 15,231 హెక్టార్లు నాటి వాటి బోనాలుగా పెంచుతుందని తెలియజేశారు. భావితరాల వారికి మనం ఆస్తులు ఇవ్వాల్సిన అవసరం లేదని, మొక్కలు పెంచితే అవి వారికి ఆస్తులు కన్నా గొప్పదైన పచ్చని వాతావరణం అందిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు డైరెక్టర్ ఈ అండ్ ఎం డి సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి . సూర్యనారాయణ, డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ కే వెంకటేశ్వర్లు, జిఎం సిపిపి ఏ మనోహర్, జిఎం ఎన్విరాన్మెంట్ బి సైదులు. ఇంకా వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు ఎన్ రాధాకృష్ణ, ఏ రవికుమార్, పి ఎలీషా, డి శ్రీనివాసరావు, జీవి కిరణ్ కుమార్, సిహెచ్ లక్ష్మీనారాయణ, డి వెంకటేశ్వర్లు, మురలీధర్ రావు తదితరులు పాల్గొన్నారు



# పేదలకు సన్నబియ్యం పంపిణి నిర్ణయం హర్షణీయం.

- కొత్త రేషన్ కార్డుల జారీ సాహసోపేత నిర్ణయం.
- కొత్త కార్డులు జారీచేస్తే సరిపోదు..లబ్దిదారులకు తక్షణమే బియ్యం కేటాయించాలి.
- ఎన్నికల హామీ మేరకు అన్ని రకాల నిత్యావసరాలు అందించాలి.
- నియోజకవర్గంలో 4500 కొత్తరేషన్ కార్డులు అందిస్తున్నాం.
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్),జూలై 28,**

కొత్తగూడెం : ఎన్నికల హామీ మేరకు తెల్ల రేషన్ కార్డు లబ్దిదారులకు సన్నం బియ్యం పంపిణి పథకం అమలు చేయడాన్ని హర్షిస్తున్నామని, సన్నబియ్యం నాణ్యతను మరింత పెంచి పెదలు కడుపునిండా తిండి తినేలా ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి, సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి మండలాలకు సంబందించిన లబ్దిదారులకు వారికి మంజూరైన తెల్ల రేషన్ కార్డులకు సోమవారం వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశాల్లో కూనంనేని మాట్లాడుతూ ఇప్పటికే చాలా జాప్యం జరిగిందని, కొత్త రేషన్ కార్డుల జారీతో చేతులు దులుపుకుంటే సరిపోదని, తక్షణమే బియ్యం కేటాయింపు జరగాలన్నారు. ఎన్నికల హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని నిత్యావసరాల పంపిణి చేపట్టాలని సూచించారు. నియోజకవర్గ వ్యాప్తంగా 8000 మంది కుటుంబ సభ్యుల చేర్పింపుతో 4500 కొత్త రేషన్ కార్డులు లబ్దిదారులకు అందిస్తున్నామని, ఇప్పటివరకు పాత రేషన్ కార్డుల్లో 8000 మంది చేర్పింపు జారింది తెలిపారు. కార్డుల ప్రక్రియ నిత్య ప్రక్రియలా కొనసాగేలా ప్రభుత్వంపై వత్తిడి తెస్తానని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు అర్హులైన ప్రతి పెద్దకుంటుంబాని అందేలా చొరవ తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమాల్లో రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్, చుంచుపల్లి, డిఎస్ఓ రుక్మిణి, సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్లు రామకృష్ణ, ప్రసాద్, శిరీష, ఎంపిడివోలు శుభాసీని, భారతి, అంకుబాబు, హన్మంతరావు,ఎస్ కె సాబీర్ పాషా, దస్రు, కుమారి హన్మంతరావు, వాసిరెడ్డి మురళి, దీటి లక్ష్మిపతి, జక్కుల రాములు, చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు, తాళ్ల వెంకటేశ్వర్లు, పొలమూరి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, తూము చౌదరి, చింతలపూడి శేఖర్, ధర్మారావు, గోపి తదితరులు పాల్గొన్నారు.

## అన్నారుగూడెంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు..

- దగ్గరుండి పర్యవేక్షించిన సెక్రటరీ వెంకటేశ్వరరావు..




**తల్లాడ జులై 28 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** తల్లాడ మండలంలోని అన్నారు గూడెం గ్రామంలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. సోమవారం గ్రామ కార్యదర్శి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు వీధి వీధిని శుభ్రం చేశారు. అసలే సీజనల్ కాలం కావడంతో ప్రజలు రోగాల బారిన పడకుండా పారిశుద్ధ్యన్ని మెరుగుపరుస్తున్నారు. మురికి నీరును తొలగించడంతోపాటు బ్లీచింగ్ చల్లటం, దోమలు వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ వేస్తున్నారు. గ్రామ సెక్రటరీ దగ్గరుండి పనులను పర్యవేక్షిస్తున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సోకే అవకాశం ఉన్నందునా ముందస్తుగా పారిశుద్ధ్య పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## గోపిశెట్టి వెంకటేశ్వర్లను పరామర్శించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..



**తల్లాడ జులై 28 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** ఇటీవల గుండె బైపాస్ సర్జరీ చేయించుకున్నా కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులను పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్, ఎర్రి నరసింహారావు, శీలం కోటారెడ్డి, ముస్లిం మైనార్టీ సెల్ నాయకులు షేక్. యాకూబ్ పాషా ఉ న్నారు

## మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో హైఅలెర్ట్.

- విస్తృతంగా తనిఖీలు చేపట్టిన సీఐ నాగరాజు.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 28,** మావోయిస్టులు వారోత్సవాల నేపథ్యంలో భద్రాచలం పోలీసులు హై అలెర్ట్ అయ్యారు. సోమవారం సీఐ నాగరాజు ఆధ్వర్యంలో పట్టణ వ్యాప్తంగా విస్తృత తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులను ఆపి వారి వివరాలను ఆరా తీశారు. వారి వద్ద బ్యాగులను తనిఖీ చేశారు. బస్టాండ్ ఏరియా నుంచి మొదలై యూబీ రోడ్డు, అంబేద్కర్ సెంటర్, చర్ల రోడ్, చెక్పోస్టు మీదుగా నడుచుకుంటూ వెళ్ళి క్షుణ్ణంగా పరిశీలించారు. అదే విధంగా పలు లాడ్జీలను సైతం ఆకస్మికంగా తనిఖీ చేశారు. లాడ్జీలలో ఉంటున్న వారిని ఆరా తీశారు. పలు ప్రధాన కూడల్లో ద్విచక్రవాహనాలను, ఆటోలను, భారీ వాహనాలను ఆపి సంబంధిత ధృవ పత్రాలను,వాహనాలను తనిఖీ చేశారు. బస్టాండ్ ఏరియాలో పర్యటించి అనుమానితుల బ్యాగులను తనిఖీ చేశారు. ఈ క్రమంలో రోడ్లపై వాహనాలను నిలిపిన వారికి, త్రిబుల్ రైడింగ్ చేస్తున్న వారికి, హెల్మెట్, సంబంధిత ధృవపత్రాల లేకుండా అజాగ్రత్తగా వాహనాలను నడుపుతున్న వారిని ఆపి ఫైన్ వేశారు. సీఐ వెంట ఎస్సై శ్యామ్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ప్రజలకు నిత్యం అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలి.

### భద్రాచలం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 28,** భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ భద్రాచలం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ముందుగా పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది నుండి ఏఎస్పీ గౌరవ వందనాన్ని స్వీకరించారు.పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది యొక్క ప్రభుత్వ కిట్ ఆర్టికల్స్ ను ఏఎస్పీ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ రికార్ధులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్లో వర్టికల్స్ వారీగా విధులు నిర్వర్తించే సిబ్బందిని ఒక్కొక్కరిగా వారి పనితీరు గురించి పరిశీలించారు.మద్యం సేవించి వాహనాలను నడుపుతూ పట్టుబడిన వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ట్రాఫిక్ విధులే కాకుండా సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. రోడ్లపై సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఏఎస్పీతో పాటు అధికారులు మరియు సిబ్బంది మొక్కలను నాటారు.



ఈ కార్యక్రమంలో భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై తిరుపతితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## మావోయిస్టు వారోత్సవాలు టూ టౌన్ పోలీస్ విస్తృత తనిఖీలు.





- ఎస్పీ ఆదేశాల మేరకు టూ టౌన్ సిఐ ప్రతాప్ సిబ్బంది తనిఖీలు.
- ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా పరిశీలిస్తూ తనిఖీలు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / చుంచుపల్లి ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 28,** చుంచుపల్లి మండలంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ ఆదేశాల మేరకు డీఎస్పీ రెహమాన్ సూచనలతో 2 టౌన్ సిఐ ప్రతాప్ ఆధ్వర్యంలో టూ టౌన్ పోలీసులు నేషనల్ హైవే రుద్రంపూర్ పార్క్ వద్ద విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. మావోయిస్టు వారోత్సవాలు సోమవారం నుండి ఆగస్టు 03 వరకు పిలుపునిచ్చిన నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా టూ టౌన్ పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఆర్టీసీ బస్సులు తనిఖీలు చేస్తూ బస్సులోని ప్రయాణికులను ఆధార్ కార్డులు చూస్తూ వారు ఎక్కడ నుండి ఎక్కడికి ప్రయాణం చేస్తున్నారు ఎందుకు ప్రయాణం చేస్తున్నారో విచారిస్తూ అనుమానం ఉన్న వ్యక్తులను పూర్తిగా వారి సమాచారాన్ని సేకరించి పంపించడం జరుగుతుంది. టూ టౌన్ సిఐ ప్రతాప్ ప్రతి బస్సును కారు, ఆటో, లారీలను స్వయంగా దగ్గరుండి తనిఖీలు నిర్వహిస్తూ వారి సమాచారాన్ని సేకరించి సరన పత్రాలు చూపించిన వారిని పంపిస్తూ పలువురికి తగిన సూచనలు చేస్తున్న టూ టౌన్ సీఐ ప్రతాప్. ఈ తనిఖీలలో టూ టౌన్ ఎస్ఐలు కిశోర్ కుమార్, ఎం .మనీషా ఏఎస్ఐలు జాన్సీ హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు బుచ్చి రాములు వీరస్వామి గఫూర్ వజ్జా వెంకటేశ్వర్లు ఓ ఎస్ డి స్పెషల్ పార్టీ టూ టౌన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వెంటనే విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలి.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జులై 2 8.** భువనగిరిలో 5000మంది పైగా విద్యార్థులతో మహార్యాలీ రాస్తారోకో

భువనగిరిలో దద్దరిల్లిన విద్యార్థుల ధర్నా""లి

గవ్వల భరత్ కుమార్

భువనగిరి: వేల మంది విద్యార్థులతో మహా ధర్నా..... జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు శ్రీ ఆర్. కృష్ణయ్య %డ% జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ కోఆర్డినేటర్ డాక్టర్ ర్యాగ అరుణ్ బాబు గారి ఆదేశం అనుసారం తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ లి పల్లగొర్ల మోదీరాందేవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గవ్వల భరత్ కుమార్

స్కాలర్షిప్ లు.. ఫీజు బకాయిలు.. హాస్టల్ సొంతభవనాలు... ఫీజు రియంబర్స్మెంట్.... వెంటనే చెల్లించాలని గవ్వల భరత్ డిమాండ్ చేశారు

పెండింగ్ లో ఉన్న 8000 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని వేలాదిమంది విద్యార్థులు భువనగిరి బాయ్స్ %స్త్రీశ్% కాలేజ్ నుంచి ప్రిన్స్ చౌరస్తా వరకు ర్యాలీ, రాస్తారోకో, పోలీసులు ఆపడంతో ధర్నా 8000 వేలకోట్ల స్కాలర్షిప్ ఫీజు బకాయిలు ఇవ్వకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తుంది ఈ ప్రభుత్వం, విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు ఎనిమిది వేల కోట్లు వెంటనే విడుదల చేయాలి ఇంజనీరింగ్ ఎంబీఏ ఎంసీఏ చదివే విద్యార్థులకు పూర్తి ఫీజు ప్రభుత్వమే భరించాలి సంక్షేమ హాస్టల్లకు సొంతభవనాలు నిర్మించాలి అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి ఓవర్సీస్ స్కాలర్షిప్ ఇవ్వాలి మెస్ చార్జీలు పెంచాలి విద్యార్థులకు ఇస్తా అన్న ఐదు లక్షల భరోసా కార్డు ఇవ్వాలి 100రోజుల్లోనే విద్యార్థుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక విద్యార్థుల చావులపై పేలాలు ఏరుకుంటుంది ప్రభుత్వం 100 రోజుల్లో రాజీవ్ గాంధీ ఇంద్రగాంధీ విగ్రహాలు తప్ప రాష్ట్ర ప్రజల బ్రతుకులు ఏమి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.50 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలి ప్రభుత్వాన్ని నిరుద్యోగులు జబ్బకు సంచేసుకొని ఊరూరు తిరిగి అధికారంలో తీసుకొస్తే ఈ ప్రభుత్వం నిరుద్యోగులను నిలువున ముంచుతుంది గ్రూప్1,2,3, పోస్టుల %ఖూ%నుండి %ఓ+%కి పేర్ల మార్పుకు2700 కోట్లు ఖర్చుపెట్టిన ఈ గొప్ప ప్రభుత్వానికి స్కైవర్లకు ఫ్లైఓవర్లకు మిషన్ భగీరథ మిషన్ కాకతీయలకు లక్షల కోట్లు ఉంటాయి కానీ విద్యార్థులకు ఇస్తానందుకు డబ్బులు లేవని చేతులు దులుపుకుంటుంది ప్రభుత్వం సంక్షేమ హాస్టలకు సొంత భవనాలులేవు ఉన్న అద్దె కొంపలకు బెచ్చులూడి విద్యార్థులు చనిపోయే ప్రమాదం ఉన్న ఈ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తుంది ఆర్ కృష్ణన్న కొట్లాడి విద్యార్థుల కోసం పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించే విధంగా పెట్టిస్తే ఆ జీవోను ఈ ప్రభుత్వం తుంగలోకి దొరుకుతుంది రాజకీయంగా ఆర్థికంగా విద్యా పరంగా ఎస్సీ ఎస్టీ బీసీలు ఎదవకుండా కుట్ర చేస్తున్నారు ప్రభుత్వం నాయకులు ఇక ఊరుకునే ప్రసక్తే లేదు ఈ ప్రభుత్వం వెంటనే విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలి పెంచిన ఫీజులన్నీ ప్రభుత్వమే భరించాలి ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలి జనాభా తమాషా ప్రకారం గా ఎస్సీ ఎస్టీ బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించాలి లేనియెడల పెద్ద ఎత్తున %పీూ% ఆర్ కృష్ణన్ ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు బస్సులు దానాలు చేసి ప్రభుత్వని అట్టుడికిస్తామని హెచ్చరిస్తున్నాం ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సత్యనారాయణ, సామాజికవేత బట్టు రామచంద్రయ్య బీసీ సంఘం నాయకులు ఎడ్ల మహాలింగం, అరుణ్ నాయక్, నల్ల గుణవర్ధన్, చిల్లర రాకేష్, సందీప్, నగేష్ యాదవ్, గిరిధర్, లోకేష్, తరుణ్ తేజ్, శిరీష మనీ,



## అటు పీఎం కిసాన్ - ఇటు అన్నదాత సుఖీభవ

- రైతుల ఖాతాల్లో రూ.7 వేలు జమ

**సీకే న్యూస్, కోటబొమ్మాళి,శ్రీకాకుళం జిల్లా,జూలై 28,**

రైతులు ఎప్పుడెప్పుడు అని ఎదురుచూస్తున్న అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి రైతులకు ప్రభుత్వం తీపి కబురు తెలిపింది.ఆగస్టు 2వ తేదీన అన్నదాత సుఖీభవ అమౌంట్ జమ చేయనున్నట్లు పేర్కొంది.ఆగస్టు రెండవ తేదీన అన్నదాత సుఖీభవ నిధులు జమ చేస్తామని అదే రోజున పిఎం కిసాన్ విడుదల కానున్న నేపథ్యంలో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ రెండు కలిపి రూ.7 వేలు రైతుల ఖాతాలో జమ చేయనున్నట్లు ప్రభుత్వం తాజాగా వెల్లడించింది.

### ఆరోగ్య పరుగులో పాల్గొన్న ICCC ఇంటలిజెన్స్ CI దుబ్బ కిషన్.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జులై 28. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ.**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన దుబ్బ మల్లయ్య కుమారుడు ఐసీసీసీ ఇంటలిజెన్స్ లో ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు ఆయన మహారాష్ట్రలో జరిగిన భారమతి రన్నింగ్ సొసైటీ వాళ్లు నిర్వహించిన ఆరోగ్య పరుగు పోటీల్లో పాల్గొని పూణే నుండి బారమతి వరకు యున్న 100 కిలోమీటర్లు దూరాన్ని 4 గం,, 30 నిముషాలలో పూర్తి చేసుకొని మహారాష్ట్ర మంత్రి ఇంద్రనీల్ నాయక్ తో ఒక మెమోటోను అందుకోవడం జరిగింది. ఆయనను పలువురు అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు

# ప్రజావాణికి అధికారులు డుమ్మా.

- ప్రజా సమస్యలకు ఫుల్ స్టాప్ పెట్టిన అధికారులు.



**సి కే న్యూస్ ప్రతినిధి కొలిశెట్టి వేణు / తిరుమలాయపాలెం/ జులై 28.** ప్రజా సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నది. ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్లతోపాటు మండల రెవెన్యూ కార్యాలయాల్లో అధికారులు అందుబాటులో ఉంటూ ప్రజల విజ్ఞప్తులను స్వీకరిస్తారు. అయితే తిరుమలాయపాలెం మండలంలో అధికారుల అలసత్వంతో ఈ కార్యక్రమం అభాసుపాలవుతున్నది.
తిరుమలాయపాలెం మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు డుమ్మా కొట్టారు. ఉదయం 10.50 గంటలు దాటినప్పటికీ మండల తహసిల్దార్, ఎంపీడీవో, ఎంఈఓ,ఏవో తో పాటు
ఏ ఒక్క శాఖ అధికారి కూడా రాకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అధికారులు డుమ్మా కొడితే అర్జీలను ఎవరికి ఇవ్వాలని అడుగుతున్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ విచారణ జరిపి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపుకు కార్యకర్తలు కృషి చేయాలి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జులై 28.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ.
భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ అధ్యక్షుడు శ్రీ బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో స్థానిక సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో స్థానిక సంస్థల ఎన్నికల మండల కార్యాశాల నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ చందా మహేందర్ గుప్తా గారు మండల ఎన్నికల ప్రభారీగా హాజరు కావడం జరిగింది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని అన్ని ఎంపిటిసిలు, జెడ్పిటిసి ఎన్నికలకు అభ్యర్థులను నిలబెట్టి, వారి గెలుపుకు ప్రతి కార్యకర్త కంకణ బద్ధులై కష్టపడి పని చేసి అభ్యర్థుల గెలుపుకు ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. అదేవిధంగా గ్రామ గ్రామాన నరేంద్ర మోడీ చేసినటువంటి అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని కార్యకర్త బంధువులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి, జిల్లా నాయకులు బందారపు లింగ స్వామి , రాచకొండ కృష్ణ, జిల్లా కౌన్సిల్ సభ్యు లు ఎలిమినేటి వెంకటేశం, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కందుల తానేష, జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చు శ్రీనివాస్, పాక పుల్లయ్య, బంధారపు రాములు, మంద నరసింహ, మాజీ అధ్యక్షులు రామ నర్సు , మాజీ ఉపసర్పంచ్ మైసొల్ల మచ్చగిరి,మండల ఉపాధ్యక్షులు గంగాధరీ దయాకర్, మందుల నాగరాజు,మండల ప్రధాన కార్యదర్శి లోడే లింగస్వామి గౌడ్, మండల కార్యదర్శి ఎదురుగట్ల వెంకటేశం, యువ మోర్చా జిల్లా కార్యదర్శి అమరేందర్, బుంగమట్ల మహేష్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు పల్లెర్ల నరసింహ, కిసాన్ మోర్చా మండలాధ్యక్షుడు కొత్త రామ చంద్రు, ఓబీసీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి పాతకోట నరేష్, పెద్ద కిట్టు, వెంకటేశం, జంగయ్య, మహేష్, కుమారు స్వామి, లాలయ్య , రమేష్, దానయ్య, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్త లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సమక్షంలో ఆర్థిక సహాయం అందజేత.

- పులిపలుపుల రాములు గౌడ్ సౌజన్యంతో.
- జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి ఆధ్వర్యంలో.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 28. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ.** మొగిలిపాక గ్రామంలో ఈరోజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త అయినటువంటి మోగిలిపక గౌరయ్య గారి మాతృమూర్తి ఈరోజు ఉదయం శివైక్యం చెందడం జరిగింది .కావున పులిపలుపుల రాములు గౌడ్ గారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 5000 రూపాయలు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించడం జరిగింది .ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి.గ్రామ శాఖ అధ్యక్షుడు పబ్బు ఎల్లయ్య .మోగిలిపక పాపయ్య .మోగిలిపక నర్సయ్య పార్టీ కార్యకర్తలు .భజరంగ్ దళ్ యూత్ సభ్యుడు గుండాల సాయి గౌడ్ .సీపీఎం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ మోగిలిపక గోపాల్ .పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# ఎమ్మార్పీఎస్ నాయకులు అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేత.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 28.** ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ సమక్షంలో.
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ.
యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్లో ప్రజావాణి సందర్భంగా పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ గారు చెప్పినట్టుగా ఈ దేశంలో గాని రాష్ట్రంలో గాని జిల్లాలో గాని సమాజంలో ఇంకా జరుగుతున్న అసమానతలు మరియు అంటరానితనాన్ని అస్పృశ్యత వివక్షతను అణచివేతను తొలగించాలని ఈరోజు ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ వీరా రెడ్డి సార్ గారికి , ఎమ్మార్పీఎస్ నాయకులు వినతి పత్రం ఇచ్చి రూపుమాపడానికి ప్రయత్నం చేయాలని విజ్ఞప్తి చేశాము. ప్రతి మండలంలోని ప్రతి నెలలో జరిగే పౌర హక్కుల దినోత్సవం పురస్కరించుకొని మండలాల్లో గాని గ్రామాల్లో గాని జిల్లా కలెక్టర్ గారు మరియు ఇతర అధికారులు ప్రజా ప్రతినిధులు ఆ సమావేశాల్లో పాల్గొని సమాజంలో జరుగుతున్న అసమానతలు గురించి మరియు అంటరానితనాన్ని అస్పృత వివక్ష గురించి వివరించి ప్రజలను చైతన్య పరచాలని ఈ సందర్భంగా వారికి వినతిపత్రం ఇచ్చి కచ్చితంగా అమలు చేయాలని చెప్పడం జరిగింది. అదేవిధంగా ఎస్సీ ఎస్టీ కేసులకు సంబంధించినవి వారికి సంబంధించిన వివిధ సమస్యలు పరిష్కరించడానికి ప్రజావాణి లాగా ప్రతి నెలలో ఏదో ఒక రోజు సమావేశం ఏర్పాటు చేసి సమస్యలన్నీ సాల్వ్ చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు దుబ్బ రామకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కోళ్ల జాంగిర్ మాదిగ టౌన్ అధ్యక్షులు బండారి శివశంకర్ మాదిగ జిల్లా కార్యదర్శి మేడి కోటేష్ మాదిగ అందె సాయి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను సత్వరమే పరిష్కరించాలి ....



అదనపు కలెక్టర్ లు శ్రీజ, శ్రీనివాస్ రెడ్డి

**ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్లు**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూలై -28:** ప్రజావాణి అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లు సంబంధిత అధికారులను ఆదేశించారు.
కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ప్రజలు సమర్పించిన అర్జీలను అదనపు కలెక్టర్ లు స్వీకరించారు.
బోనకల్ మండల కేంద్రానికి చెందిన జే. శైలు ఇందిరమ్మ ఇళ్లు తమకు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓ బోనకల్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.
ముదిగొండ మండలం వల్లభి గ్రామ మాజీ సర్పంచ్ బి. బిక్షం తమ గ్రామంలో 10 వేల జనాభా నివసిస్తున్నారని, గ్రామంలో ఉన్న గ్రంథాలయ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, యువతకు పోటీ పరీక్షలకు కావాల్సిన మెటీరియల్ సమకూర్చాలని, 15 లక్షల రూపాయలు మంజూరు చేసి శిథిలావస్థలో ఉన్న భవనాన్ని నిర్మించి సౌకర్యాలు కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా లైబ్రేరియన్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.
ముదిగొండ మండలం వల్లభి గ్రామ మాజీ సర్పంచ్ బి. బిక్షం ఖమ్మం వయా ముదిగొండ వల్లబి, జగ్గయ్యపేట వరకు ఆర్టీసీ బస్సులు నడపాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్టీసీ ఖమ్మం ఆర్.ఎం. కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.
ఎర్రుపాలెం మండలానికి చెందిన జి. అరుణ తనకు ఆరోగ్యం బాగా లేదని, తాము పూరి గుడిసెలో ఉంటున్నామని, తనకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓ, ఎర్రుపాలెంకు రాస్తూ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.
ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డీఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ. కే. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల పరిసరాల పరిశుభ్రత బాధ్యత ఉపాధ్యాయులదే..



- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- మంచి చదువుతోనే సమాజంలో ఉన్నత స్థానం లభిస్తుంది...
- పాఠశాలలో విద్యార్థుల హాజరు 100 శాతం ఉండేలా చూడాలి
- విద్యార్థుల విద్య అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి
- సింగరేణి మండలం కారేపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూన్- 28**
చదువు తోనే సమాజంలో ఉన్నత స్థానం లభిస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు బాధ్యతతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.
సోమవారం సింగరేణి మండలం కారేపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. కలెక్టర్ స్కూల్ పరిసరాలు, పిల్లల టాయిలెట్స్, గ్రౌండ్, స్టోర్ రూమ్స్, సైన్స్ ల్యాబ్ పరిశీలించి, పాఠశాల నందు తరగతి గదులు తిరుగుతూ, విద్యా బోధన ప్రకియను పరిశీలించారు.
పాఠశాలలో ఆరవ తరగతి, 8వ తరగతి క్లాస్ రూం లోకి వెళ్లి ఉపాధ్యాయులు ఇంగ్లీష్ బోధిస్తున్న తీరును పరిశీలించారు. ముందుగా పాఠశాల తరగతి గదిలో విద్యార్థులతో ముచ్చటించారు. రెండు జతల స్కూల్ యూనిఫామ్ లు, పాఠ్య పుస్తకాలు, నోట్స్ బుక్స్ అన్ని అందించారా, విద్య బోధన ఎలా ఉంది, రోజు మంచి మధ్యాహ్న భోజనం పెడుతున్నారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ఇంగ్గీషు పాఠం చదివించారు. పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి, విద్యార్థుల విషయావగాహన పరీక్షించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా విద్యార్థులు ఇప్పటి నుంచే కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు వారి ఆరోగ్యం, ఎదుగుదల పట్ల కూడా శ్రద్ధ వహించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు.
జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు రెండు జతల ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ అందించామని తెలిపారు. విద్యార్థులు తప్పకుండా రోజు యూనిఫామ్ ధరించాలని అన్నారు.
పాఠశాలలో చెత్తచెదారం లేకుండా, మన ఇంటిలాగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలని అన్నారు. స్కూల్ లో విద్యార్థుల హాజరు 100 శాతం ఉండేలా చూడాలని, విద్యార్థుల విద్య పట్ల నిరంతరం పర్యవేక్షణ చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.
అనంతరం కలెక్టర్, పిల్లలకు వడ్డించే మధ్యాహ్న భోజనం వంటను, డైనింగ్ రూంను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని ఆరా తీసారు.
కలెక్టర్ తనిఖీ సందర్భంగా సింగరేణి మండల తహసీల్దారు రమేశ్, యంపిడివో రాజేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్యాంప్రసాద్, టీచర్లు తదితరులు ఉన్నారు.

# మృతి చెందిన శేషమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం



**సి కే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి: షేక్ రహీమ్**
ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని ఏడు జర్ల పల్లి గ్రామానికి చెంది ఎక్కె బోయిన శేషమ్మ అనారోగ్యానికి గురై వరంగల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతు ఇటీవల మృతి చెందడం జరిగింది. బాధిత కుటుంబానికి వాజేడు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దాన సంస్కరణ నిమిత్తం 7000 రూపాయలు ఆమె కుమార్తె అయిన స్వప్నకు ఆర్థిక సహాయం అందించరు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అంకినబోయిన నరసింహారావు,చెన్నం మోహన్ రావు, ఎర్రకట్ల సుమన్, బట్టు బాబు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

# పవర్ లిఫ్టర్ మొడెం వంశీ కి ఆర్థిక సహాయం చేసిన బిఆర్ఎస్ నాయకులు



**సికే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్**
ములుగు జిల్లా వాజేడు మండలం గుమ్మడిదొడ్డి పంచాయతీ ఇప్పగూడెం గ్రామనికి చెందిన మోడెం వంశీ పవర్ లిఫ్టింగ్ లో ఇండియా తరుపున నార్త్ అమెరికా కి ఎంపిక అవ్వగా నార్త్ అమెరికా వెళ్ళుటకు సుమారు 3 నుండి 4 లక్షలు ఖర్చు అవుతుంది. నిరుపేద కుటుంబంలో జన్మించిన వంశీ నార్త్ అమెరికా వెళ్లడానికి ఆర్థిక స్థోమత లేక బిఆర్ఎస్ నాయకులు నూ సహాయం అడుగగా తనవంతు సహాయంగా ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకలమర్రి లక్ష్మీనరసింహారావు 25000 రూపాయల ఆర్థిక సహాయం చేసారు. అలాగే మాజీ నూగురు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ 50000 రూపాయలు మొత్తం 75000 రూపాయల నూ ఆర్థిక సహాయం అందించారు. వ్యక్తిగతంగా ఎప్పుడూ అండగా ఉంటామని వంశీ మన్య సీమలో పుట్టిన ఆణిముత్యం అని దేశం గర్వించదగ్గ ప్రదర్శన చూపుతున్నాడని కొనియాడారు. అలాగే ఎప్పుడు అవసరమైనా తాము అండగా ఉన్నామని దైర్యం చెప్పారు.
ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ వాజేడు మండల అధ్యక్షులు పెనుమల్లు రామకృష్ణ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు మోడిగ తిరుపతి యాదవ, ఎస్ సి సెల్ మండల అధ్యక్షుడు చెన్నం సాంబశివరావు, బిఆర్ఎస్ నాయకులు మొడెం ప్రకాష్, మోడెం నాగరాజు, యూత్ నాయకులు బోదేబోయిన మనోవికాస్,వేములవాడ వేణు, పరిశిక రామకృష్ణ,కిరణ్ మరియు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు పూర్తి అవగాహన కల్పించాలి
- వర్షాకాలం దృష్టా ఆరోగ్య కేంద్రాల్లో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి
- సింగరేణి మండలం కారేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూన్- 28:**ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాల్సిన అవసరం వైద్యులపై ఉందని, ప్రభుత్వ వైద్య కేంద్రాలలో సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

సోమవారం సింగరేణి మండలం కారేపల్లి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, ఓ.పి. సేవలు, ఐ.పీ. సేవలు, రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్, ఐపీ రికార్డ్స్, మెడికల్ ఫార్మసి, ఫీవర్ రిజిస్టర్ లను పరిశీలించి డాక్టర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఆదేశించారు.

ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలను గురించి నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, డాక్టర్లు ప్రతిరోజు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. రోగులకు వైద్యం పై సమగ్రంగా వివరాలు తెలిపి మందులు వాడే పద్ధతిని వివరించాలని, వర్షాకాలం సీజనల్ వ్యాధుల పై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవసరమైన మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని, ఆరోగ్య కేంద్రం ఆవరణలో పేషంట్ల గదులు శుభ్రంగా ఉండేలా చూడాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని చుట్టుపక్కల ఆవరణంలో పిచ్చి మొక్కలు, ముండ్ల చెట్లు తొలగించాలని కలెక్టర్ అధికారులను అదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు మలేరియా, చికెన్ గున్యా, డెంగ్యూ, తదితర వ్యాధుల వ్యాప్తి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా నిర్దారణ పరీక్షలు నిర్వహించాలని, డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా కేసులు తప్పనిసరిగా రిపోర్ట్ అయ్యేలా చూడాలని తెలిపారు.

జిల్లాలో ఎక్కడ డెంగ్యూ, మలేరియా కేసు వచ్చినా పరిసర ప్రాంతాల్లోని 50 ఇండ్లలో ఫీవర్ సర్వే నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. ఆసుపత్రిలో అవసరమైన మందులు, వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వ వైద్య కేంద్రాలపై ప్రజల్లో నమ్మకం పెరగాలంటే సేవల నాణ్యతతో పాటు సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించడం ఎంతో అవసరమని కలెక్టర్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కావలసిన పరికరాలు, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై నివేదికల సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

కలెక్టర్ తనిఖీ సందర్భంగా సింగరేణి తహసీల్దారు రమేశ్, యంపిడివో రాజేందర్, వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టిన కారు ఒకరు అక్కడికి అక్కడే మృతి

**జూలై 28 ( సీ కే న్యూస్ ) చేగుంట:**
చేగుంట మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన కరె జశ్వంత్ మృతి, కథనం ప్రకారం, చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపు ఎదురుగా మెదక్ చేగుంట రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది, మెదక్ నుండి చేగుంట వెళ్తున్న ఎర్టిక కారు రోడ్డు ప్రక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టిన ఘటనలో కారులో ఉన్న ముగ్గురు వ్యక్తులలో ఒక వ్యక్తి అక్కడికి అక్కడే మృతి చెందగా మరో ఇద్దరికి గాయాలయ్యాయి గాయాల పాలైన వారిని చిన్న శంకరంపేట పోలీసులు మెదక్ ఆసుపత్రికి వైద్య చికిత్స కోసం 108 అంబులెన్స్ లో తరలించారు మృతుడు చేగుంట మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన కర్రే జశ్వంత్ (18) మృతి చెందగా రుద్రారం గ్రామానికి చెందిన చాకలి రాము, వెల్దుర్తి మండలం అచ్చంపేట గ్రామానికి చెందిన మత్తడి రమేష్ లకు గాయాల కావడంతో ఆసుపత్రికి తరలించారు, మృతుడి తండ్రి రాములు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నారాయణ గౌడ్ తెలిపారు,



# రాజకీయ బ్రోకర్ సీఎం రమేష్ : బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు



- కేటీఆర్ ను విమర్శించే స్థాయి అతడికి లేదు..బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు
- కాంగ్రెస్, బీజేపీ కుట్రలను తిప్పికొట్టాలి
- స్థానిక ఎన్నికల్లో గులాబి జెండాదే విజయం

**సి కె న్యూస్ ప్రతినిధి:**ఆంధ్రప్రదేశ్ ఎంపీ సీఎం రమేష్ ఓ రాజకీయ బ్రోకర్ అని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు విమర్శించారు. ఆంధ్ర రాబంధును కేటీఆర్ పైకి రేవంత్ రెడ్డి ఉసిగొలిపి కొత్త రాజకీయ డ్రామాకు తెరలేపిండని మండిపడ్డారు. ఒక ప్రకటనలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం బ్రోకర్ల ద్వారా నడుస్తున్నదని, నాలుగు నెలల క్రితమే కంచ గచ్చిబౌలి భూములలో ఓ బీజేపీ ఎంపీ హస్తం ఉందంటూ కేటీఆర్ చెప్పారని గుర్తుచేశారు. కంచగచ్చిబౌలి భూముల అంశంలో పాత్ర ఉన్న ఎంపీకి సంబంధించిన వివరాలు సమయం వచ్చినప్పుడు ఆధారాలతో సహా బయటపెడతామని చెప్పారన్నారు. చంద్రబాబు దగ్గర ఎంపీ సీటు, బీజేపీలో రాజ్యసభ సీట్లను డబ్బులతో కొనుగోలు చేసిన వ్యక్తి సీఎం రమేష్ అని ఆరోపించారు. ఆంధ్రాప్రాంతానికి చెందిన లగటపాటి, కావూరి, సుజన చౌదరిలు చంద్రబాబు రిమోట్ కంట్రోల్ తో పని చేసిన వీరు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అడ్డుకున్నారని తెలిపారు. మళ్లీ ఇప్పుడు ఫ్యూచర్ సిటీ, కంచ గచ్చిబౌలి భూములను దక్కించుకునేందుకు రేవంత్ రెడ్డి తో లోపాయికారి ఒప్పందం చేసుకున్నారని అన్నారు. సీఎం రమేష్ వంటి అధమ స్థాయి నాయకుడి వద్దకు వెళ్లే అవసరం కేటీఆర్ కు ఎంతమాత్రం లేదన్నారు. సీసీ టీవీ ఫుటేజీ పేరుతో చేస్తున్న డ్రామాలను ప్రజలు విశ్వసించబోరన్నారు. సీఎం రమేష్, రేవంత్ రెడ్డి ప్రజల మధ్యలో బహిరంగ చర్చకు రావాలన్న కేటీఆర్ సవాల్ కు సిద్ధం కావాలని డిమాండ్ చేశారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలంతా బీఆర్ఎస్ వైపే నిలుస్తారని జోస్యం చెప్పారు. అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ నాయకులకే గ్రామాల్లోకి వెళ్లి ఓట్లు అడిగే హక్కు ఉంటుందన్నారు. అబద్ధాల పునాదులపై అధికారంలోకి వచ్చిన రేవంత్ అన్ని వర్గాలను మోసం చేశాడని అన్నారు. రైతులకు రైతు బంధు లేదు, రైతు బీమా ప్రీమియం కట్టలేదన్నారు. గ్రామాల్లో రైతులకు సరిపడా యూరియా అందుబాటులో లేదన్నారు. కేసీఆర్ ను బదనాం చేసేందుకే కాళేశ్వరం మరమ్మతులు చేపట్టడం లేదన్నారు. దీంతో రాష్ట్రంలోని అనేక ప్రాజెక్టులు ఎడారిగా మారాయన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు కలిసి బీఆర్ఎస్ పార్టీపై చేస్తున్న కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో యూరియా కొరత విపరీతంగా ఉన్నప్పటికీ గత ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ కాలం వెల్లదీస్తున్నారన్నారు. అభివృద్ధి చేతగాక బీఆర్ఎస్ పై నిందలు వేయడం సిగ్గు చేటన్నారు. గతంలో రెండు సార్లు రైతు బందు ఇవ్వలేదన్నారు. రైతులకు బకాయిపడ్డ రైతు బందు, రైతు భీమాకు సంబంధించిన ప్రీమియం చెల్లించి, అడబిడ్డలకు రూ.2500, వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పెంచి ఇస్తానన్న పింఛన్లు వెంటనే అమలు చేసిన తరువాతనే ఎన్నికలకు రావాలని డిమాండ్ చేశారు. కల్లబొల్లి మాటలతో ప్రజలను మోసం చేయలేరన్నారు. బకనచర్ల ప్రాజెక్టును చూపుతూ పనికిమాలిన రాజకీయం చేయడం మానుకోవాలన్నారు.

# ప్రజావాణికి 54 దరఖాస్తులు

**-జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్**

**సంగారెడ్డి జిల్లా, సి కే న్యూస్ :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డి ఆర్ ఓ పద్మజరాణి లకు ఫిర్యాదులను సమర్పించారు. కాగా రెవిన్యూ-15, పౌరసరఫరాలశాఖ 09, పంచాయత్ రాజ్ 09, డిఆర్డిఓ 09, వివిధ శాఖలకు సంబంధించి 12, మొత్తంగా 54 ఫిర్యాదులు అందాయి. ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ పద్మజరాణి, జడ్పిసిఈఓ జానకిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# “కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలో బారీగా చేరికలు”

- స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి
- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచిన దేవరకొండ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి శూన్యం
- బిఆర్ఎస్ పార్టీ హయాంలో వచ్చిన నిధులకు మరోసారి శంకుస్థాపన
- ఆరు గ్యారంటీ లు అమలు చేయరు కానీ ప్రజా ధనాన్ని ఇలా లూటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలు
- దేవరకొండలో కోటి రూపాయల ప్రజా ధనం వృధ
- కాంగ్రెస్ ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదు
- ప్రజలు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కోపంగా ఉన్నారు
- ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు
- ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాన్ని గుర్తు చేయాలి
- కాంగ్రెస్ మోసపూరిత హామీలు ఇచ్చి మోసం చేసినందుకు తగిన గుణపాఠం చెప్పాలి
- బిఆర్ఎస్ పార్టి నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**సి కె న్యూస్ ప్రతినిధి:**స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి అని బిఆర్ఎస్ పార్టి నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం దేవరకొండ పట్టణంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో కొండమల్లేపల్లి మండలంలోని చింతచెట్టు తండా, వద్యా తండా, జేత్య తండా,పుల్ సింగ్ తండాలకు చెందిన 200మంది యువకులు,రైతులు, మహిళలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టిలో చేరిన వారికి మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచిన దేవరకొండ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి శూన్యం అని ఆయన తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ హయాంలో వచ్చిన నిధులకు మరోసారి శంకుస్థాపన చేశారు అని ఆయన పేర్కొన్నారు.ఆరు గ్యారంటీ లు అమలు చేయరు కానీ ప్రజా ధనాన్ని ఇలా లూటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలు అని ఆయన అన్నారు.దేవరకొండలో కోటి రూపాయల ప్రజా ధనం వృధా
చేశారు అని ఆయన తెలిపారు.కాంగ్రెస్ ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదు అని ఆయన తెలిపారు.ప్రజలు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కోపంగా ఉన్నారు అని ఆయన అన్నారు.ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. అని ఆయన అన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాన్ని గుర్తు చేయాలి అని కాంగ్రెస్ మోసపూరిత హామీలు ఇచ్చి మోసం చేసినందుకు తగిన గుణపాఠం చెప్పాలి కోరారు.సంక్షేమంలో స్వర్ణయుగంలాగా కేసీఆర్ పాలన సాగింది అని ఆయన గుర్తు చేశారు.73 వేల కోట్ల రూపాయలను 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో వేసిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అని తెలిపారు.ఏ కారణం చేత రైతు చనిపోయినా ఆ కుటుంబం రోడ్డున పడొద్దని ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా 5 లక్షల రూపాయలతో రైతుబీమాను అమలు చేశారు అని ఆయన అన్నారు .200 వృద్ధాప్య పింఛన్ ను 2 వేలకు, 500 వికలాంగుల పెన్షన్ ను 6000 కు పెంచారు.తెలంగాణ ఏర్పడే నాటికి వరి ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే 12వ స్థానంలో ఉన్న తెలంగాణను పంజాబ్, హర్యానాను వెనక్కి నెట్టి 2022 నాటికి దేశంలోనే నంబర్ వన్ గా నిలబెట్టిన నాయకుడు కేసీఆర్.ఒక్క వ్యవసాయంలోనే కాదు తలసరి ఆదాయంలోనూ తెలంగాణ నంబర్ వన్.2014లో తలసరి ఆదాయంలో భారత దేశంలో తెలంగాణ ర్యాంకు 14. 2022 నాటికి తలసరి ఆదాయంలో భారత దేశంలోనే అగ్రగామిగా తెలంగాణ ఎదిగింది. రాష్ట్రంగా ఏర్పడే నాటికి లక్షా 12 వేల రూపాయలుగా ఉన్న తెలంగాణ తలసరి ఆదాయం 2022 నాటికి మూడు లక్షల 57 వేల రూపాయలకు పెరిగిందంటే కేసీఆర్ నాయకత్వ సత్తా నే కారణం.తెలంగాణలో కేవలం ఐదు మెడికల్ కాలేజీలు ఉంటే కేసీఆర్ గారు 33 మెడికల్ కాలేజీలను ప్రారంభించారు. 200 గురుకుల పాఠశాలను 1022కు పెంచారు అని ఆయన తెలిపారు.దేశంలో 150 మెడికల్ కాలేజీలు ప్రారంభించిన మోడీ ప్రభుత్వం తెలంగాణకు ఒక్కటి కూడా ఇవ్వలేదు అని ఆయన అన్నారు.ఐఐటీ, ఐఐఎం, ఎన్ఐటీల తోపాటు ప్రతిష్టాత్మకమైన ఏ కేంద్ర విద్యాసంస్థలను కూడా మోడీ ప్రభుత్వం తెలంగాణలో ఏర్పాటు చేయలేదు అని ఆయన గుర్తు చేశారు.ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూడకుండా కేసీఆర్ గారు తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో అన్ని రంగాల్లో సమగ్ర, సమతుల్య, సమీకృత, సమ్మిళిత అభివృద్ధిని సాధించారు.ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం తెలంగాణలో ఉంది.కాంగ్రెస్ చేసినట్టు ఒక్క ప్రాజెక్టునే 40 సంవత్సరాల పాటు కట్టకుండా ఒక తపస్సు లాగా దీక్ష, నిబద్ధతతో నాలుగేళ్లలోనే ప్రపంచంలోని అతిపెద్ద ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ పూర్తిచేశారు.కాళేశ్వరం ప్రాజెక్టును బద్నామ్ చేశాక నోటికి వచ్చిన వాగ్దానాలు చేసి ప్రజలను మభ్యపెట్టారు అని ఆయన గుర్తు చేశారు.మొదటి సంవత్సరమే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ రెచ్చగొట్టారు. ఊర్లలోకి పంపించి వృద్ధులు రైతులను మభ్యపెట్టారు. కేసీఆర్ ఇచ్చిన దానికంటే ఎక్కువ ఇస్తామని ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించారు. మోసం చేసి అధికారంలోకి వచ్చారు. కుట్ర పూరితంగా తెలంగాణ ప్రజల మనసులో ఖరాబ్ చేశారు అని ఆయన తెలిపారు.20 నెలల నుంచి తెలంగాణ ఆడబిడ్డలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం 50 వేల రూపాయలు బాకీ ఉంది. ఏడు లక్షల తులాల బంగారం బాకీ ఉంది అని ఆయన తెలిపారు.ప్రజాస్వామ్యంలో రాజకీయ నాయకుడైన అధికారులైనా ప్రజా తీర్పుకు భయపడతారు, అందుకే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులను గెలిపించుకోవాలని కోరారు.గోదావరి నీళ్లను ఎత్తుకుపోయే కుట్రలను ప్రజలకు వివరిస్తూనే బీఆర్ఎస్ మీద జరుగుతున్న దాడిని ఎండగట్టాలి అని ఆయన అన్నారు. పార్టిలో చేరిన వారు యువ నాయకులు నేనావత్ దేవేందర్,మాజీ సర్పంచ్ భద్రు నాయక్,మాజీ ఉప సర్పంచ్ భాగ్యమ్మ,%ూూజూ% డైరెక్టర్ లక్ష్మీపతి, రమావత్ శివ,తదితరులు పార్టిలో చేరారు.ఈ కార్యక్రమంలో %ూూజూ% ఛైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమావత్ దశ్రు నాయక్, రైతు బంధు మాజీ అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు రమావత్ తులిసిరం, పెద్దిశెట్టి సత్యం,మాజీ సర్పంచులు పేట రమేష్, బలరాం,పురుషోత్తం నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# అప్పుడే ఆ భామలిద్దరి మధ్య కుమ్ములాట!




ఒకరి అవకాశాలు మరొకరు తన్నుకుపోవడం సహజం. హీరోయిన్ల మధ్య ఈ పోటీ కనిపిస్తుంటుంది. ఆ పోటీ ఇద్దరి మధ్య వేడి వాతావరణానికి దారి తీస్తుంటుంది. హీరోయిన్ల మధ్య ఈ వైరం అన్నది ప్రకృతి ధర్మం లాంటిది. అవకాశాల కోసం విరోధులైన నటీమణులు ఎంతో మంది ఉన్నారు. అప్పటి వరకూ స్నేహితులుగా కొనసాగిన వారు? ఛాన్సుల దగ్గరకొచ్చే సరికి పోటీ వాతావరణం వస్తే నువ్వెంత అంటే నువ్వెంత అనుకునే పరిస్థితి తలెత్తుతుంది. తాజాగా అస్సాం-కేరళ బ్యూటీ మధ్య ఇలాంటి వివాదమే మొదలైనట్లు కనిపిస్తుంది.'డ్రాగన్' సినిమాతో అస్సాం బ్యూటీ కయాదు లోహర్ తెలుగింట ఎంత ఫేమస్ అయిందో చెప్పాల్సిన పనిలేదు. 'డ్రాగన్' హిట్ తో నటిగా బిజీ అయింది. ఒక్కసారిగా నాలుగు సినిమాలకు సైన్ చేసింది. అందులో మూడు తమిళ సినిమాలు కాగా, ఒక మలయాళ చిత్రం. తెలుగులో కూడా అమ్మడికి మంచి అవ కాశాలు వస్తున్నాయి. స్టార్ హీరోలతోనే ఛాన్సులందుకుంటుంది. కయాదు కంటే కాస్త సీనియర్ మమితా బైజు. ఇంత వరకూ ఒక్క తెలుగు సినిమా కూడా చేయలేదు. కానీ అమ్మడికి యువతలో మంచి ఫాలోయింగ్ ఉంది.కయాదు హాట్ బ్యూటీగా ఫేమస్ అయితే? మమితా క్యూట్ బ్యూటీగా వెలుగులోకి వచ్చింది. ఇద్దరికి తెలుగులో మంచి ఫాలోయింగ్ ఉంది. ఈనేపథ్యంలో భామా మణులిద్దరి మధ్య అవకాశాల కోసం పోటీ మొదలైనట్లు కనిపిస్తుంది.

కయాదు లోహర్ కు వచ్చిన అవకాశాలన్నింటిని మమితా బైజ్ లాగేసుకుంటుం దని కోలీవుడ్ లో వార్తలొస్తున్నాయి. శింబు హీరోగా నటించనున్న ఓ చిత్రంలో అవకాశం ముందుగా కయాదు లోహర్ కు వచ్చిందిట.కానీ చివరి నిమిషంలో ఆ ఛాన్స్ మమితానే వరించిందిట. అలాగే ధనుష్ తో మరో సినిమా విషయంలో కూడా కయాదు కు ఇలాంటి పరిస్థితే ఎదురైందని సమాచారం. ఈ రెండు కూడా కయాదు చేతి వరకూ వచ్చిన అవకాశాలేనట. సైన్ చేయడం ఒక్కటే బ్యాలెన్స్ అనుకుంటోన్న సమయంలో మమితా బైజు లాగేసుకున్నట్లు వినిపిస్తుంది. దీంతో మమితాపై కయాదు రుసరుసలాడుతోందని కోలీవుడ్ లో ప్రచారం జరుగుతోంది.




బోల్డ్ ఇన్ బ్లూమ్: జియా శంకర్ యొక్క ట్రాపికల్ చిక్ మూమెంట్



మినిమల్ ర్యాప్‌లో రుహానీ శర్మ తాజా ఫోటో వైరల్‌గా మారింది

# అందాల జాన్వీ.. ఒక్కో మూవీకి రూ.కోటి పెంచేస్తుందా?



అలనాటి అందాల తార శ్రీదేవి వారసురాలిగా జాన్వీ కపూర్ సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న అమ్మడు.. వరుస ప్రాజెక్టుల్లో నటిస్తోంది. అటు బాలీవుడ్ లో.. ఇటు టాలీవుడ్ లో పలు సినిమాల్లో యాక్ట్ చేస్తూ బిజీబిజీగా గడుపుతోంది ముద్దుగుమ్మ. టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ దేవర మూవీతో తెలుగు సినీ ఇండస్ట్రీలోకి వచ్చిన జాన్వీ కపూర్.. ఆ సినిమాలో ఎంతో అందంగా కనిపించి మెప్పించిందనే చెప్పాలి. ఆ మూవీ సీక్వెల్ లో కూడా నటించనుంది. ఆమె రోల్ కు మంచి ప్రాధాన్యం ఉన్నట్లు ఇప్పటికే అందరికీ క్లారిటీ వచ్చేసింది. ప్రస్తుతం మరో స్టార్ హీరో రామ్ చరణ్ పెద్ది సినిమాలో యాక్ట్ చేస్తోంది జాన్వీ. స్పోర్ట్స్ కమ్ రూరల్ బ్యాక్ డ్రాప్ తో రూపొందుతున్న ఆ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. బుచ్చిబాబు సనా దర్శకత్వం వహిస్తున్న ఆ మూవీ.. వచ్చే ఏడాది మార్చిలో రిలీజ్ కానుంది. అందుకు అనుగుణంగా చిత్రీకరణను పూర్తి చేస్తున్నారు మేకర్స్. ఇప్పుడు రీసెంట్ గా జాన్వీ సెట్స్ లోకి అడుగుపెట్టినట్లు తెలుస్తోంది. అయితే తన టాలీవుడ్ డెబ్యూ దేవరకు రూ.5 కోట్లు రెమ్యునరేషన్ అందుకున్న జాన్వీ.. ఇప్పుడు పెద్ది మూవీకి గాను రూ.6 కోట్లు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. తెలుగులో రెండో చిత్రానికే కోటి రూపాయలను అమ్మడు పెంచేసిందని సమాచారం. అదే సమయంలో అల్లు అర్జున్- అట్లీ సినిమాలోని ఓ రోల్ కోసం మేకర్స్ ఇటీవల జాన్వీ కపూర్ ను సంప్రదించారట. దీంతో ఆ సినిమాకు మరో కోటి పెంచేసి మొత్తంగా రూ. 7 కోట్ల పారితోషికం డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. రెమ్యునరేషన్ తగ్గించమని జాన్వీతో మేకర్స్ చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. కానీ ఆమె మాత్రం వెనక్కి తగ్గడం లేదని టాక్ వినిపిస్తోంది. అలా పారితోషికం విషయంలో యంగ్ బ్యూటీ శ్రీలీలను జాన్వీ కపూర్ ఫాలో అవుతున్నట్లు ఉందని ప్రచారం జరుగుతోంది. అయితే జాన్వీ కపూర్ ను సినిమాలోకి తీసుకుంటే.. నార్త్ లో కూడా యూజ్ అవుతుందని భావించే మేకర్స్ ఆమెను సంప్రదిస్తున్నారని అర్థమవుతుంది. కానీ ఆమె మాత్రం రెమ్యునరేషన్ పెంచుకుంటూపోతోందని వినికిడి.